ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephones 74212· 74343

123081

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
సంవత్సరానికి	62-80	70-00

సర్క్యులేషన్ మేనేజర్,
'ఆంధ్రజ్యోతి' పో. బా. నెం.712 — విజయవాడ-10.

సంపుటి 14
సంచిక 202

విజయవాడ, జనవరి 24, 1974 గురువారం

4 పేజీలు
18 పైసలు

★★★

డా॥ రాయ్
గుప్త రోగముల నివారణ నిపుణులు.

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

వరముల బలహీనతకు, శుక్ర నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.

పెండ్లిముందు-పెండ్లితర్వాతసంప్రదించండి

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం—విజయవాడ-3. ఫోన్: 74658
సంప్రదించువేళలు: ఉ॥ 8నుండి రాత్రి 9-30 వరకు
[ఆదివారం ఆస్పత్రి పనిచేయును]

రెండు బిల్లుల ప్రతిపాదనకు అసెంబ్లీ అనుమతి

సినిమా ప్రదర్శనలపై, మోటారు బండ్లపై పన్ను హెచ్చింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23— సాధారణంగా నాల్గుకోట్ల రూపాయల మేరకు ఆదాయాన్ని సమకూర్చుకొనడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను చట్టాన్ని సవరించే ఉద్దేశంతో తలపెట్టిన బిల్లు ప్రతిపాదనకు నేడు అసెంబ్లీ అనుమతి నిచ్చింది.

మోటారుబండ్లపై అదనపు పన్ను విధించడానికి ఉద్దేశించిన బిల్లు ప్రతిపాదనకుకూడా శాసనసభ అనుమతించింది.

ప్రజలలో కొన్ని వర్గాలకు ప్రత్యేక వడుపాయాన్ని కల్పించడం ఈ బిల్లు లక్ష్యాలలో మరొకటి.

ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఈ బిల్లు ప్రతిపాదనకు అనుమతి కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

వినోదపు పన్ను చెల్లింపునుంచి సినిమటోగ్రాఫ్ మినహాయించి తక్కిన అన్ని వినోద ప్రదర్శనలను మినహాయించడానికి ఈబిల్లు అవకాశం కల్పిస్తున్నది.

సినిమటోగ్రాఫ్ ప్రదర్శనలు మినహాగా ఎమ్యూజ్‌మెంట్స్, క్రీడలు, రేసులవంటి ఇతర వినోదప్రదర్శనలపై పన్నుద్వారా ప్రభుత్వానికి లభించే ఆదాయం స్వల్పంగా వున్నదని గతానుభవంలో వెల్లడైనట్టు ఈ బిల్లులో పొందుపరిచిన లక్ష్యాలు వివరిస్తున్నాయి.

ఈ బిల్లుప్రకారం సినిమటోగ్రాఫ్ ప్రదర్శనలపై పన్ను రెండింతలు అవుతుంది.

ఈ తర్వ ఫలితంగా లభించగల నాల్గుకోట్ల అదనపు ఆదాయంలో 3.8 కోట్ల రూపాయలను స్థానిక సంస్థలకు మొత్తం వసూళ్ళలో 95 శాతం వాటాకింద చెల్లించవలసివుంటుంది. ఎనిమిది లక్షల రూపాయలను ఫీడ్డుల, కళలఅభివృద్ధికి వినియోగించవలసివుంటుంది.

వినోదపు పన్నునుంచి ఎయే ప్రదర్శనలను మినహాయించడానికి ప్రభుత్వానికి అధికారం కలదో ఈ బిల్లు స్పష్టంగా సూచిస్తున్నది. ఇప్పటివరకు అమలులోవున్న ఆదారంప్రకారం కొన్ని నిర్ణీతమైన పరిస్థితులలో వినోదపు పన్ను నుంచిమినహాయించడానికి మాత్రమే అవకాశం వుంది.

మోటార్‌బండ్లపై పన్ను సవరణ బిల్లు

మోటార్‌బండ్ల పన్నుల చట్టం సవరణ బిల్లును ప్రతిపాదించడానికి నేడు అసెంబ్లీ అనుమతి నిచ్చింది.

ఈ బిల్లు ప్రకారం కొన్ని రకాల రవాణా వాహనాలపై అంచెలవారీగా అదనపు పన్ను విధించవలసివుంటుంది.

రవాణా మంత్రి శ్రీ జె. చొక్కారావు ఈ బిల్లు ప్రతిపాదనకు అనుమతి కోరే తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ఈ బిల్లు మోటార్ బండ్లపై సర్వీసు—కిలోమీటరేజ్ సుంకం అయిదు శాతం నుంచి పదిహేను శాతం వరకు అదనపు పన్ను రూపంలో అంచెల వారీగా సర్‌చార్జి విధించాలని సూచిస్తున్నది.

1972 జూన్‌లో కిలోమీటర్‌కు 3.5 పైసల నుంచి నాల్గు పైసల వరకు జిల్లాలలోని రూట్లపై తిరిగే స్టేజ్ క్యారేజ్ సర్వీసుల రేట్లను పెంచడానికి రవాణా సంస్థగా ప్రభుత్వం అనుమతినిచ్చింది. దరిమిలా అది వ్యక్తులపై అధికపడివుంటుందని ఆమె బదులు చెప్పారు.

తనకు, శ్రీ కామరాజ్‌కు మధ్య భేదాభిప్రాయాలు వున్నప్పటికీ, ఆయనపట్ల తనకు అభిమానంకలదని శ్రీమతి గాంధి అన్నారు. తాను ఎన్నుకొన్నవర్గంకంటె ఆయన విధానాలు తమకు దగ్గరగా వుంటాయని ప్రధాని ఉద్ఘాటించారు.

దేశం, ప్రపంచం ప్రస్తుతం అసాధారణ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని, ఎవరు అతివాదంతో వ్యవహరిస్తున్నా రన్నది సమస్య కాదని, సాధారణ అభివృద్ధి సాధించడమే ప్రధాన సమస్య అని శ్రీమతి గాంధి వివరించారు.

ప్రజల స్థానిక సమస్యలతో సతమతం కావడం విచారకరమని ప్రధాని చెప్పారు.

ప్రణాళిక దురాశతో కూడినది కాదని, అంతమాత్రాన ఇప్పుడే ఆ ప్రణాళిక లక్ష్యాలన్నింటిని సాధించగలమని చెప్పజాలమని. ఎందువల్లనంటే ప్రపంచంలో ఎమి జరగనున్నదో మనకు తెలియకపోవడమే నని శ్రీమతి గాంధి చేర్కొన్నారు.

"మన పెట్రోల్‌ను మనమే సమకూర్చుకొనేంతగా మన దేశం అభివృద్ధిచెందలేదు. అయితే, అదే సమయంలో మనం పూర్తిగా వెనుకబడినట్టు కూడా కాదు. ఇప్పటి మన దేశం ఈ రెంటిమధ్య ఊగిసలాడుతున్నది.

లోకం తీరు

"మీ యూనియన్ ఎన్నికలలో ఓట్లు గీట్లు అని అలా పోట్లాడుకొనకపోతే, మ్యూజికల్ చెయిర్స్ ఏర్పాటు చేయకూడదా?"

శాసనసభలో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23 — శ్రీనివాసులురెడ్డి: మంత్రిగారు (సాగి నూర్యనారాయణరాజు)వెళ్ళి న్యూయార్కులో దేవాలయం "టెంపిల్" చేస్తారా? రాజా అనే పదం కూడా తీసేసి ఇండియాలో రాజాలు లేరని సిరూపిస్తారా?

శ్రీ వంకా: విగ్రహ ప్రతిష్టకు మంత్రిగారు వెళ్తారా?

శ్రీ సాగి: నేను వెళ్ళవలసి వస్తే తప్పకుండా తీసుకువెళ్తాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు: బ్యాంకులు జాతీయం చేసినా అందులోని ఉద్యోగుల మన సత్వంమాత్రం జాతీయం కాలేదు.

కమ్యూనిస్టుపార్టీతో పొత్తు: ప్రధాని ఇందిర సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 23— తన విధానాలకు, కార్యక్రమాలకు ఆమోదించిన ఎవరి నుంచి అయినా సహాయం స్వీకరించడం తనకు సంతోషదాయకమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

కాంగ్రెసు పార్టీ పత్రిక "పోవలిస్టు ఇండియా"కు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసు పార్టీల మధ్య ఎన్నికల పద్ధుబాట్ల గురించి ప్రశ్నించగా ఆమె పై విధంగా చెప్పారు.

"ప్రతి విషయంలోను మేము కమ్యూనిస్టుపార్టీతో ఏకీభవించడం. ప్రతి విషయంలోను వారు మాతో ఏకీభవించరు. అయితే జాతీయ అంతర్జాతీయ రంగాలలో మా విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ స్థూలంగా బలపరచిన్నదని. అందువల్ల ఇందులో నాకు తప్పుగా ఏమీ కనబడిడం లేదు" అని శ్రీమతి గాంధి స్పష్టంచేశారు.

అటువంటి వర్ధనాలు చేసుకునే అధికారాన్ని ఆయా రాష్ట్ర నాయకులకు విడిచిపెట్టడం జరిగిందని. ఉత్తరప్రదేశ్‌లో కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ చర్చలు జరుపుతున్నారని ప్రధాని వివరించారు.

పుదుచ్చేరి ఎన్నికలలో రెండు కాంగ్రెసు పార్టీలమధ్య జరిగిన ఒప్పందంవంటిది భవిష్యత్తులో జరగగలదా? అని ప్రశ్నించగా, అది వ్యక్తులపై ఆధారపడివుంటుందని ఆమె బదులు చెప్పారు.

తనకు, శ్రీ కామరాజ్‌కు మధ్య భేదాభిప్రాయాలు వున్నప్పటికీ, ఆయనపట్ల తనకు అభిమానంకలదని శ్రీమతి గాంధి అన్నారు. తాను ఎన్నుకొన్నవర్గంకంటె ఆయన విధానాలు తమకు దగ్గరగా వుంటాయని ప్రధాని ఉద్ఘాటించారు.

పుదుచ్చేరి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీల పొత్తు

ఉభయ పక్షాలు కలిసి అన్ని స్థానాలకు పోటీ

మద్రాసు జనవరి 23— పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలలో మొత్తం 30 స్థానాలకు పాత కాంగ్రెసు, కొత్త కాంగ్రెసు వారిలు పరస్పరసహకారంతో పోటీ చేయనున్నాయి.

పాత కాంగ్రెసు 16 స్థానాలకు పోటీ చేస్తున్నది. కొత్త కాంగ్రెసు మిగిలిన నాన్నాలుగు సీట్లకుతన అభ్యర్థులను నిలబెడుతున్నది. ఈ మేరకు ఉభయ కాంగ్రెసుల మధ్య ఒప్పందం కుదిరింది.

పాత కాంగ్రెసు కోయంబత్తూరు లోకసభ సీటుకు కోయంబత్తూరు పశ్చిమ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికలలో పోటీ చేస్తుంది. కాగా, కొత్త కాంగ్రెసు పాండుచ్చేరి లోకసభ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికకు తన అభ్యర్థిని పోటీ పెడుతుంది.

పాత కాంగ్రెసు, కొత్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంయుక్త జాబితాను నేడిక్కడ జరిగిన వర్తకా విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్. తమిళనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వి. రామయ్య ఈ సమావేశంలో మాట్లాడారు.

కోయంబత్తూరు లోకసభ స్థానానికి పాత కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఎస్. వి. లక్ష్మణన్. పుదుచ్చేరి లోకసభ సీటుకు కొత్త కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ శివప్రకాశ్‌రెడ్డియార్ నియమితులైనారు

డి. ఎం. కె మాజీ ముఖ్యమంత్రి శ్రీ పరూక్ మారికార్ తిరిగి పోటీచేస్తున్న లాస్‌పేట అసెంబ్లీ స్థానానికి పాత కాంగ్రెసు అభ్యర్థిగా లా కాలేజి విద్యార్థి డి. అన్నామలై నియమితులైనారు.

కొత్త కాంగ్రెసు అభ్యర్థులలో పుదుచ్చేరి ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. షణ్ముగం శ్రీ డి. కాంతరాజ్. శ్రీ పుదుషోత్తమ రెడ్డియార్ వున్నారు.

ఉభయ కాంగ్రెసు పార్టీలు ఒకేవిధమైన కమిటీ అధ్యక్షుడు సమక్షిగా ఎన్నికలప్రచారాన్ని జరపగలవని శ్రీ కామరాజ్ చెప్పారు.

రెండు కాంగ్రెసు పార్టీలు తమ ప్రత్యేకమైన ఎన్నికల చిహ్నాలు పుదుమోపించగలవని ఆయన అన్నారు.

అన్నా డి. ఎం. కె అభ్యర్థులు

ఫిబ్రవరి 24 వ తేదీన జరగనున్న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు అన్నా డి. ఎం. కె. నేడు తన అభ్యర్థుల పూర్తి జాబితాను విడుదల చేసింది.

ఈ జాబితాలో పదకొండుమంది అభ్యర్థులనేపు పెట్టితైనాయి. ఇందులో యువకులు హెచ్చుగా వున్నారు.

డి. ఎం. కె. మాజీ ముఖ్యమంత్రితో లాస్పేట నియోజకవర్గంలో విద్యార్థి నాయకుడు శ్రీ ఎస్. వరదన్ తమ పార్టీ అభ్యర్థిగా పోటీచేయనున్నట్టు అన్నా డి. ఎం. కె నాయకుడు శ్రీ రామచంద్రన్ ప్రకటించారు.

అన్నా డి. ఎం. కె. లో చేరిన మాజీ డి. ఎం. కె. మంత్రి శ్రీ డి. రామచంద్రన్ తన సొంత నియోజకవర్గమైన మన్నాడిపేట నుంచి తిరిగి పోటీచేస్తున్నారు.

తమ పార్టీ మొత్తం 23 స్థానాలకు పోటీ చేస్తుందని, తన మిత్రపక్షమైన సి.పి.ఐ. మిగిలిన ఎనిమిదింటికి తన అభ్యర్థులను నిలబెడుతుందని శ్రీ రామచంద్రన్ చెప్పారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23— సాధారణంగా నాల్గుకోట్ల రూపాయల మేరకు ఆదాయాన్ని సమకూర్చుకొనడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను చట్టాన్ని సవరించే ఉద్దేశంతో తలపెట్టిన బిల్లు ప్రతిపాదనకు నేడు అసెంబ్లీ అనుమతి నిచ్చింది.

మోటారుబండ్లపై అదనపు పన్ను విధించడానికి ఉద్దేశించిన బిల్లు ప్రతిపాదనకుకూడా శాసనసభ అనుమతించింది.

ప్రజలలో కొన్ని వర్గాలకు ప్రత్యేక వడుపాయాన్ని కల్పించడం ఈ బిల్లు లక్ష్యాలలో మరొకటి.

ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఈ బిల్లు ప్రతిపాదనకు అనుమతి కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

వినోదపు పన్ను చెల్లింపునుంచి సినిమటోగ్రాఫ్ మినహాగా తక్కిన అన్ని వినోద ప్రదర్శనలను మినహాయించడానికి ఈబిల్లు అవకాశం కల్పిస్తున్నది.

సినిమటోగ్రాఫ్ ప్రదర్శనలు మినహాగా ఎమ్యూజ్‌మెంట్స్, క్రీడలు, రేసులవంటి ఇతర వినోదప్రదర్శనలపై పన్నుద్వారా ప్రభుత్వానికి లభించే ఆదాయం స్వల్పంగా వున్నదని గతానుభవంలో వెల్లడైనట్టు ఈ బిల్లులో పొందుపరిచిన లక్ష్యాలు వివరిస్తున్నాయి.

ఈ బిల్లుప్రకారం సినిమటోగ్రాఫ్ ప్రదర్శనలపై పన్ను రెండింతలు అవుతుంది.

ఈ తర్వ ఫలితంగా లభించగల నాల్గుకోట్ల అదనపు ఆదాయంలో 3.8 కోట్ల రూపాయలను స్థానిక సంస్థలకు మొత్తం వసూళ్ళలో 95 శాతం వాటాకింద చెల్లించవలసివుంటుంది. ఎనిమిది లక్షల రూపాయలను ఫీడ్డుల, కళలఅభివృద్ధికి వినియోగించవలసివుంటుంది.

వినోదపు పన్నునుంచి ఎయే ప్రదర్శనలను మినహాయించడానికి ప్రభుత్వానికి అధికారం కలదో ఈ బిల్లు స్పష్టంగా సూచిస్తున్నది. ఇప్పటివరకు అమలులోవున్న ఆదారంప్రకారం కొన్ని నిర్ణీతమైన పరిస్థితులలో వినోదపు పన్ను నుంచిమినహాయించడానికి మాత్రమే అవకాశం వుంది.

మోటార్‌బండ్లపై పన్ను సవరణ బిల్లు

మోటార్‌బండ్ల పన్నుల చట్టం సవరణ బిల్లును ప్రతిపాదించడానికి నేడు అసెంబ్లీ అనుమతి నిచ్చింది.

ఈ బిల్లు ప్రకారం కొన్ని రకాల రవాణా వాహనాలపై అంచెలవారీగా అదనపు పన్ను విధించవలసివుంటుంది.

రవాణా మంత్రి శ్రీ జె. చొక్కారావు ఈ బిల్లు ప్రతిపాదనకు అనుమతి కోరే తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ఈ బిల్లు మోటార్ బండ్లపై సర్వీసు—కిలోమీటరేజ్ సుంకం అయిదు శాతం నుంచి పదిహేను శాతం వరకు అదనపు పన్ను రూపంలో అంచెల వారీగా సర్‌చార్జి విధించాలని సూచిస్తున్నది.

1972 జూన్‌లో కిలోమీటర్‌కు 3.5 పైసల నుంచి నాల్గు పైసల వరకు జిల్లాలలోని రూట్లపై తిరిగే స్టేజ్ క్యారేజ్ సర్వీసుల రేట్లను పెంచడానికి రవాణా సంస్థగా ప్రభుత్వం అనుమతినిచ్చింది. దరిమిలా అది వ్యక్తులపై అధికపడివుంటుందని ఆమె బదులు చెప్పారు.

తనకు, శ్రీ కామరాజ్‌కు మధ్య భేదాభిప్రాయాలు వున్నప్పటికీ, ఆయనపట్ల తనకు అభిమానంకలదని శ్రీమతి గాంధి అన్నారు. తాను ఎన్నుకొన్నవర్గంకంటె ఆయన విధానాలు తమకు దగ్గరగా వుంటాయని ప్రధాని ఉద్ఘాటించారు.

దేశం, ప్రపంచం ప్రస్తుతం అసాధారణ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని, ఎవరు అతివాదంతో వ్యవహరిస్తున్నా రన్నది సమస్య కాదని, సాధారణ అభివృద్ధి సాధించడమే ప్రధాన సమస్య అని శ్రీమతి గాంధి వివరించారు.

ప్రజల స్థానిక సమస్యలతో సతమతం కావడం విచారకరమని ప్రధాని చెప్పారు.

ప్రణాళిక దురాశతో కూడినది కాదని, అంతమాత్రాన ఇప్పుడే ఆ ప్రణాళిక లక్ష్యాలన్నింటిని సాధించగలమని చెప్పజాలమని. ఎందువల్లనంటే ప్రపంచంలో ఎమి జరగనున్నదో మనకు తెలియకపోవడమే నని శ్రీమతి గాంధి చేర్కొన్నారు.

"మన పెట్రోల్‌ను మనమే సమకూర్చుకొనేంతగా మన దేశం అభివృద్ధిచెందలేదు. అయితే, అదే సమయంలో మనం పూర్తిగా వెనుకబడినట్టు కూడా కాదు. ఇప్పటి మన దేశం ఈ రెంటిమధ్య ఊగిసలాడుతున్నది.

కొరియా డెమొక్రాటిక్ పీపుల్స్ రిపబ్లిక్ రాయబారి శ్రీ యు సాంగ్ జిన్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి తన నియామక పత్రాలను సమర్పిస్తున్నప్పటి దృశ్యం

'ఎరువులకొరతకు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది కాదు'

శాసనసభలో సభ్యుల విమర్శలకు జవాబు చెబుతూ ఉపముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23— ఎరువుల పంపిణీ విధానంలోగల లొసుగులతోపాటు రసాయనిక ఎరువుల కొరతవల్ల లోగడ కనీవినీ ఎరుగని ఇబ్బందులను ఎదుర్కొంటున్న వ్యవసాయదారుల విషమ పరిస్థితి గురించి నేడు శాసనసభలో చర్చ జరిగింది.

ప్రభుత్వ విధానాన్ని, సమితి స్థాయిలో అధికారులు ఎరువుల పేరుతో లక్షలాది రూపాయలు స్వాహా చేశారని ప్రభుత్వాన్ని దుయ్యబడుతూ సభలో ఉభయపక్షాలకు చెందిన సభ్యులు తీవ్రంగా విమర్శించి, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, నేరస్తులను శిక్షించాలని కోరారు.

శ్రీ వంకా సత్యనారాయణ, కాంగ్రెసు సభ్యులతోసహా మరి పది మంది ప్రతిపాదించిన ఒక సావధాన తీర్మానంపై జరిగిన ఈ చర్చ దాదాపు ఒక గంటసేపు పట్టగా, దానిపై ఒక ప్రకటన చదవడానికి ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ఒక అరగంట తీసుకున్నారు.

ఎరువుల కొరతకుగాని, పంపిణీ విధానంలో లొసుగులకుగాని ప్రభుత్వం ఏ విధంగాను బాధ్యురాలు కాదని ఆయన చెప్పారు. రాష్ట్రాలకు కోటాలు కేటాయించడానికి కేంద్రమే బాధ్యురాలని. పంపిణీ పద్ధతిని కూడా కేంద్రమే రూపొందించిందని శ్రీ వి. వి. సుబ్బారెడ్డి చెప్పారు.

ఏటా కేటాయించే వాటాలకంటె టన్నులు మూడుగా, ఈ సంవత్సరం దానిలో అయిదవ వంతుఅంటే 80 వేల టన్నులు మాత్రమే రాష్ట్రానికి కేటాయించడంవల్లనే ఎరువుల కొరత ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు ఇందులో 85 శాతం అధిక దిగుబడినిచ్చే వంగిరాలు వేసిన పొలాలకు మిగిలిన 15 శాతం మిగిలిన పంటలకు కేటాయించారని ఆయన చెప్పారు.

వ్యవసాయ శాఖ డైరెక్టర్ ప్రవేశపెట్టిన ఈ ఎరువుల పంపిణీ విధానం కడచిన సంవత్సరం సత్ఫలితాలను ఇచ్చిందని. విరుదు ధాన్యం ఉత్పత్తి 41 లక్షల టన్నులకు చేరుకున్నదని ఆయన అన్నారు.

స్వదేశీ ఎరువులలో 30 శాతం కేటాయించడమే ప్రైవేటు డీలర్లు ఎరువుల కొరతకు కారణమని శ్రీ సుబ్బారెడ్డి అంగీకరించారు.

కేంద్రం రాష్ట్రానికి కేటాయించే ఎరువులలో మూడింట రెండు వంతులపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారంలేదని. మొత్తం కోటా పంపిణీ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వం చేతికి రానంతవరకు పరిస్థితులు మెరుగు పడవని ఆయన చెప్పారు.

ఎరువుల పంపిణీకి కార్డుల పద్ధతి

ఎరువులకు సక్రమంగా పంపిణీ చేయడానికి కార్డు పద్ధతిని ఒక దశలో ప్రతిపాదించడం జరిగిందని. అయితే నకిలీ కార్డులను తేలికగా తయారుచేసే అవకాశం వుండడంచేత. ఎరువులు ఏమైనాకు లభ్యంకాగలవో ముందుగా అంచనా వేయలేని పరిస్థితి వుండిడంవల్ల ఈ ప్రతిపాదనను విరమించుకొనడం జరిగినదని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రాల మధ్య ఎరువుల రవాణా పై కేంద్రం నిషేధం విధించడం కూడా రాష్ట్రములో ఎరువుల కొరతకు మరొక కారణమని. ఇన్ని సంవత్సరాలనుంచి ప్రైవేటు డీలర్లు ఇతర రాష్ట్రాలనుంచి భారీ యెత్తున ఎరువులు తెచ్చుకునేవారని. అయితే ఈ పద్ధతికి స్వస్తిచెప్పడంవల్ల ప్రస్తుత కొరతకు కారణభూతమైందని ఆయన అన్నారు.

తీవ్రమైన కొరత ఎర్పడిన ఈ తరుణంలో ఎరువుల సక్రమ పంపిణీకి ప్రకటనలైన పరిష్కారాలు. సమితులు పూను కొనడం మినహా ప్రత్యామ్నాయమార్గం లేదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు

ఉపముఖ్యమంత్రి సుదీర్ఘ సమాధానం సభలో అన్నివర్గాలకు చెందిన వారిని సంతృప్తిపరచలేకపోయింది. దానితో శ్రీ కోన ప్రభాకరరావు, విపక్షనేతలు ఈ అంశంపై ప్రత్యేకచర్చకు సంగంరోజు కేటాయించాలని కోరగా, దానిని పరిశీలించగలనని స్పీకర్ వాగ్దానం చేశారు.

శ్రీ సుబ్బారెడ్డి తన సమాధానంలో ఈ విషయంలో బహిరంగ విచారణ జరపాలన్న వాదాన్ని తృణీకరించారు. ఎరువుల బ్లాక్‌మార్కెట్ విషయంలో ఎంతోమంది తనతో పిర్యాదుచేసినా, లిఖితపూర్వకంగా.

(మిగతా 2వ పేజీలో)

ఇందిర-సిరిమావో చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 23— భారతప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేలు నేటి ఉదయం ఇక్కడ 90 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

వారిద్దరూ 30 నిమిషాలసేపు సలహాదారులు లేకుండా చర్చలు జరిపారు. అత్యంత ఈ చర్చలలో రెండు దేశాల ప్రతినిధి వర్గాల సభ్యులు చేరారు.

ఈ చర్చలలో ఇండియా తరపున శ్రీమతి ఇందిరా గాంధితోపాటు ఈ క్రింది వారు పాల్గొన్నారు: విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్, విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్, ప్రధాని కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధార్, అదనపు కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రహమాన్.

శ్రీ లంక తరపున ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేతోపాటు ఈ క్రింది వారు పాల్గొన్నారు. విదేశాంగ మంత్రి శ్రీ జయసింఘే, న్యూఢిల్లీలోని శ్రీ లంక హైకమిషనర్ సిరివర్దన్, ప్లానింగ్ అధిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ గుణశేఖర్.

ఇందిరకు స్వస్థత

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు తన కార్యాలయానికి హాజరైనారు. అస్వస్థత కారణంగా గంకొద్దిరోజులుగా కార్యాలయానికి రావడంలేదు.

శ్రీ లంక ప్రధాని శ్రీమతి బండారు నాయకేకు స్వాగతం చెప్పడానికి సకాలంలో ఆమె భారత విదేశాంగశాఖ కార్యాలయానికి వచ్చారు.

ఇండియా, శ్రీ లంక ప్రధానులు దాదాపు రెండుగంటలపాటు సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపారు. వీరు ప్రధానంగా పెట్రోల్ సంక్షోభం, హిందూ మహాసముద్రం, పశ్చిమాసియా పరిస్థితి, ఉపఖండంలో పరిస్థితిపై చర్చలు జరిపారు.

చర్చలు చాలా సుహృద్భావ వాతావరణంలో జరిగాయని శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే చెప్పారు

ఉభయ పక్షాల అధికారులు నేటి సాయంత్రం కూడా చర్చలు కొనసాగిస్తారు. అయితే ప్రధానులు మాత్రం నేడు తిరిగి చర్చలు జరపబోరు.

శ్రీమతి గాంధి నేటి రాత్రి శ్రీమతి బండార నాయకే గౌరవార్థం విందుచేస్తారు. ఆ విందు సందర్భంలో ఉభయులు పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకొనవచ్చు.

ఇవాళ ఉదయం జరిగిన చర్చల పరళి గురించి అధికారరీత్యా ఎట్టి ప్రకటన జరగలేదు కాని హిందూ మహాసముద్రంలో డీగో గార్సియా దీవిని అమెరికా నౌకా స్థావరంగా మార్చే విషయం ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తున్నది.

వర్తమాన దేశాలు పెట్రోల్ సంక్షోభాన్ని ఎదుర్కొనడంలో సహాయం చేయవలసిందిగా పెట్రోల్ ఉత్పత్తిచేసే అరబ్ దేశాలను ఒప్పించడానికి ఆసియ దేశాలు చొరవ గైకొనాలని శ్రీ లంక సూచించవచ్చునని ఇవాళ ఉదయం భావించారు.

శ్రీ కేవల్ సింగ్ ప్రకటన

భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ అంతర్జాతీయ పరిస్థితి, పెట్రోల్ సంక్షోభం, పశ్చిమాసియాలో పరిణామాలు, ఉపఖండంలో పరిస్థితి గురించి ఇవాళ ఉదయం రెండుదేశాల ప్రతినిధులు చర్చించినట్టు తెలియజేశారు.

డీగోగార్సియా దీవిని సైనిక స్థావరంగా మార్చాలని అమెరికా, బ్రిటన్‌లు చేస్తున్న ప్రయత్నాలను గురించి చర్చించారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేదు. అయితే హిందూ మహాసముద్రం గురించి చర్చించారని, ఆ పైన మీడు ఊహించుకొనవచ్చునని శ్రీ కేవల్ సింగ్ పేర్కొన్నారు.

బ్యాంకుల సహాయ పథకాల ప్రయోజనాలు

రైతులకు అందలేదని అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుని విమర్శ

హైదరాబాదు, జనవరి 23 — పన్నుకాడు రైతులకు సహాయం చేయడానికి జాతీయమైన బ్యాంకులు ప్రకటించిన వివిధ ఋణ సహాయ పథకాలవల్ల వారికి ప్రయోజనమేమి లేకుండా వున్నదని రాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ పెక్కుమంది ఇతర సభ్యులు నేడు శాసనసభలో పిర్యాదు చేశారు.

చిన్న రైతులకు అప్పు రూపంలో ఇచ్చే చిన్న చిన్న మొత్తాలకు కూడా ఏదో ఒక సాకుతో వారిని బ్యాంకుల అధికారులు వేధిస్తున్నట్టు సభ్యులు పేర్కొన్నారు.

ఈ సమయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు జోక్యం కల్పించుకొని ఈ విషయం గురించి బ్యాంకుల అధికారులతో చర్చించి బ్యాంకి ఋణపథకాలవల్ల పన్నుకాడు రైతులకు వెంటనే ప్రయోజనం చేకూరేటట్టు చూస్తానని హామీయిచ్చారు.

బ్యాంకులు ఇవ్వజూపే ఋణాలకు సంబంధించిన దరఖాస్తుపత్రాలు గందరగోళంగావున్నాయని. వాటికి నిర్దేశించిన స్టాంపు డ్యూటీకూడా హెచ్చుగావున్నదని, ఋణాలు మంజూరు చేయడానికి బ్యాంకులు అనుసరిస్తున్న పద్ధతులు చిక్కులతో కూడివున్నాయని శ్రీ వి. శ్రీకృష్ణ తెలియచేశారు.

బ్యాంకులు ప్రకటించిన ఋణ సహాయ పథకాలకోసం రిజర్వుబ్యాంకి ఒక సమాన బిల్లు రూపొందించినదని. పేర్కొంటూదానిని మిగతా బ్యాంకులు కూడా అనుసరించేటట్టు చూడాలని కోరారు.

ఈ సూచనను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుందని సహకార శాఖ మంత్రి శ్రీ ఐత్తిన సుబ్బారావు వాగ్దానం చేశారు.

బ్యాంకులు జాతీయమైనప్పటికి వాటిలోని సిబ్బంది మనసులు మాత్రం మారలేదని శ్రీ కుడిపూడి ప్రభాకరరావు అన్నారు.

ఉద్యోగ నియామకాలు మొదలైన వాటిలో తమ ప్రాంతానికి అన్యాయం జరిగినట్టు రాయలసీమ ప్రాంతం సభ్యులు పిర్యాదు చేశారు.

విద్యుచ్ఛక్తి శా

1974 జనవరి 24 గురువారం	1974 జనవరి 25 శుక్రవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ శు॥ పాడ్యమి సా॥ 5-48 శ్రావణం: పా॥ 7-11 వర్జ్యం: రా॥ 11.33 నుంచి 1-18 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ శుద్ధ విదియ రా॥ 7-22 దనిష్ఠ: రా॥ 9-24 వర్జ్యం: తె॥ 5-10 నుంచి

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

చైనా బలప్రయోగం

"రాజ్యము వీరభోజ్యము" అన్న సూత్రం లోనే చైనాకు నమ్మకం ఎక్కువ. సరిహద్దు వివాదాలను, లేదా ప్రాదేశిక వివాదాలను సంభాషణలద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనడంపై దానికి అంతగా నమ్మకం లేదు.

కనుకనే, ఒక సారి అది ఇండియాతో తనకుగల సరిహద్దు వివాదాన్ని బలప్రయోగం ద్వారా పరిష్కరించుకొనాలని ప్రయత్నించింది. మరొక సారి మరొక సరిహద్దు వివాదంలో రష్యాతో యుద్ధానికి తలపడింది. ఇప్పుడు దక్షిణ వియత్నాంతో సంభవించిన ప్రాదేశిక వివాదంలో ఇంకొకసారి అది బలప్రయోగానికి పాల్పడింది.

దక్షిణ చైనా సముద్రంలోని పారాసెల్ దీవులు ఎవరికి చెందవలెనన్నది చాలా కాలంగా వివాదగ్రస్తమైన అంశం. ఇందో చైనాపై ఫ్రెంచి ఆధిపత్యం రోజులలో అవి ఫ్రెంచి పాలనలో వుండేవి. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో వాటిని జపాన్ ఆక్రమించుకున్నది. యుద్ధానంతరం వాటిని చైనాకు అప్పగించారట. మొదట ఫ్రెంచిపాలనక్రింద ఇందో చైనాలో భాగంగా వుండేవి కనుక ఆ దీవులు తమకు చెందాలని దక్షిణ వియత్నాం వాదం. కాగా, అవి చైనాలో అంతర్భాగమైన దీవులని పీకింగ్ ప్రభుత్వమే కాక, తైవాన్ కూడా వాదిస్తున్నది. అయితే, అవి నిజంగా తమకు చెందవలసిన దీవులని ఫిలిప్పీన్స్ కూడా కొంత కాలం క్రిందట వాదించింది.

ఇన్ని విధాల వాదాలలో ఏది నిజమో చెప్పడం కష్టమే కావచ్చు. ఆ దీవులపై ఆధిపత్యం వివాదగ్రస్తమైనప్పుడు ఉభయదేశాలు ఆ సమస్యను ప్రపంచ న్యాయస్థానానికి నివేదించి, తేల్చుకోవలసింది. అలా కాక, ఈ సమస్య బలప్రయోగం వరకు వెళ్ళడం శోచనీయం.

ఈ వివాదంలో చిన్న దేశమైన దక్షిణ వియత్నాంకు చెందిన సేనలను ఓడించి చైనా మొత్తం దీవులను రెండు రోజులలో ఆక్రమించుకొనడంలో ఆశ్చర్యం లేదు. దక్షిణ వియత్నాం నిస్సహాయంగా భద్రతాసంఘం జోక్యాన్ని అర్థించడం తప్ప మరేమీ చేయలేక పోయింది.

ఈ సందర్భంలో భద్రతాసంఘం ఏమి చేయనున్నతో చూడవలసి వున్నది. ప్రపంచ రాజ్యాల దృష్టి ప్రస్తుతం పశ్చిమ ఆసియా సమస్యపై, అంతకంటె ఎక్కువగా పెట్రోలియం సంక్షోభంపై లగ్నమైవున్నది. అందువల్ల దక్షిణ వియత్నాం ఫిర్యాదుపై భద్రతా సంఘం ఏ మాత్రం శ్రద్ధచూపగలదో అనుమానమే. దక్షిణ వియత్నాం ఫిర్యాదును అగ్ర రాజ్యాలు పట్టించుకొనకపోతే అది అన్యాయమే కాగలదు.

చైనా ప్రాదేశిక విస్తరణ దాహం జగద్విదితమే. ఒకప్పుడు తన సామ్రాజ్యంలోని భాగాలన్న మిషతో పెక్కు ప్రాంతాలపై అది కన్నువేసి వుంచింది. అయితే, చిన్న రాజ్యాలు తమనుచూచి ఎట్టి భయం చెందనవసరం లేదని, సరిహద్దు వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకొనడమే తమ లక్ష్యమని చైనా నాయకులు తరచుగా అభయమిస్తూ వుంటారు మొన్నటి పారాసెల్ దీవుల ఆక్రమణ ఇందుకు పూర్తిగా విరుద్ధమైన చర్య.

పోస్టుకార్డు సర్వీసువల్ల ఎనిమిది కోట్లు నష్టం

న్యూఢిల్లీ, జనవరి 23— పోస్టుకార్డును రద్దుచేయాలనే ఎంపాదన తంతి ఖాలా శాఖ ఎజీలనలో లేనట్టు అధికారికంగా తెలియవచ్చింది.

పోస్టుకార్డు వల్లనువల్ల ఎటా ఎనిమిది కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నదని వ్యాపార సంస్థలు ఏంటుచేసిన పోస్టుకార్డులను వినియోగించడాన్ని నిషేధించాలన్న ఎతిపాదనను డిపార్టుమెంటు పరిశీలిస్తున్నది

వ్యవసాయ అవసరాలకు విద్యుచ్ఛక్తి

కనీస గ్యారంటీ చార్జీల విషయంపై అసెంబ్లీలో మంత్రి శ్రీ రాజారాం వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23— వ్యవసాయోపయోగమైన అవసరాల నిమిత్తంఇచ్చిన విద్యుచ్ఛక్తి కనెక్షన్లపై వసూలుచేసిన "మినిమమ్ గ్యారంటీ చార్జీ"లను వినియోగదారులతో విద్యుచ్ఛక్తి బోర్డుకు గల కంట్రాక్టు గడువు పూర్తయిన తర్వాత నిలుపు చేయగలమని మంత్రి శ్రీ జి. రాజారాం నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి టి. అనసూయాదేవి చేసిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ పై విషయం తెలిపారు. అంతకుముందు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి పావధానతీర్మానంపై ఆయన ప్రకటన చేశారు

నీటి కొరత కారణంగా ఉపయోగిస్తున్న విద్యుచ్ఛక్తి కనెక్షన్లపై మినిమమ్ గ్యారంటీ చార్జీలను విద్యుచ్ఛక్తి బోర్డు వసూలు చేయడంలో ఆరంభించిన అభిప్రాయాన్ని శ్రీమతి అనసూయాదేవి వ్యక్తం చేశారు.

విద్యుచ్ఛక్తి పరవరాను సంపాదించుకోవాలన్న ఆతృతకొద్దీ రైతులు విద్యుచ్ఛక్తి బోర్డుతో ఒప్పందానికి వచ్చారని మంత్రి చెప్పారు. ఈ కొత్త కనెక్షన్లు ఇవ్వడానికి విస్తూ పై విషయం తెలిపారు. అంతకుముందు అదిక వ్యయం అవుతుందని. అందుకే కనీస గ్యారంటీ అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు. కనుకనే ప్రస్తుతం కంట్రాక్టును రద్దుచేయడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

వ్యవసాయావసరాలకు వినియోగించే విద్యుచ్ఛక్తి రేటును ఇప్పుడున్న యూనిట్ 18 పైసల రేటుకు బదులుగా పూర్వపు రేటు యూనిట్ 12 పైసలుగా చేసేస్థితిలో బోర్డులేదని మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డికి సమాధానంగా చెప్పారు.

యూనిట్ రేటు పెంపుదల విషయం 1971 లోనే ఆలోచించడం జరిగిందన్నారు. అయితే, తర్వాత దుర్భిక్షం కారణంగా రేటు పెంపుదల జరగలేదని. 1973 ఆగస్టులో వర్షాలు పడిన తర్వాతనే పెరిగిన రేట్లను అమలుపరచామని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పరవరాల ఖర్చు పెరిగిపోయిందని, బోర్డుకు వ్యవసాయానికి ఉపయోగించే విద్యుచ్ఛక్తికి యూనిట్‌కు 13 పైసలు నష్టం వస్తుండగా, రైతుకు 12 పైసలకు మాత్రమే వస్తలు చేస్తున్నామని శ్రీ రాజారాం అన్నారు.

అంతేగాక కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌లో మొదటి రెండు దశలకు ఆర్థిక సహాయం చేసిన ప్రపంచ బ్యాంకుకు, పెట్టిన పెట్టుబడిలో 9.5 శాతం తిరిగి పంపించవలసిందని హామీ ఇచ్చినట్టు కూడా మంత్రి వివరించారు.

పైమాటలో తక్కువరేట్లు పున్న విషయాన్ని శ్రీమతి అనసూయాదేవి ప్రస్తావించగా, ఆ రాష్ట్రానికి ఎక్కువ హైడ్రో ఎలెక్ట్రిక్ స్టేషన్లున్నాయన్నారు.

రాష్ట్రంలో ఎరువుల కొరత: అసెంబ్లీలో విమర్శ

(1 వ పేజీ తరువాయి)

నిష్పక్షమైన నిర్యాదు చేయడానికి ఎవరూ ముందుకు రాలేదని ఆయన అన్నారు.

తొలుత చర్చను ప్రారంభిస్తూ శ్రీ వంకా సత్యనారాయణ (సి. పి. ఐ.) ఎరువుల ధరలు 5. 6 రెట్లు పెరిగిపోయాయని. వంపిజీ వ్యవస్థ చాలా అవకతవకగా వుందని విమర్శించారు.

తమకు నచ్చినవారికి. ఏ ధరకైనా ఎరువులు ఇవ్వవలసిందిగా రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య తన జిల్లా శాఖలకు సూచించిందని ఆయన ఆరోపించారు.

అధికారులు కేంద్రానికి సమర్పించిన అంతనాలు కూడా లొసుగులతో కూడినవని. అందుకే ప్రస్తుత కొరత ఏర్పడిందని సభ్యులు పేర్కొన్నారు.

ప్రతి సమితిలో కింద నుంచి పైదాకా అధికారులు ఎరువులపై లక్షలు ఆర్జించారని. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపడానికి సభ్యులతో ఒక కమిటీ వేయాలని శ్రీ వంకా సత్యనారాయణ కోరారు.

రాష్ట్ర మార్కెటింగ్ సమాఖ్య సభ్యుడు అయిన శ్రీ వి. జగపతిరావు సొసైటీలు బ్లాక్ మార్కెట్ చేస్తున్నాయనడాన్ని ఖండించారు.

పంచాయతీ సమితి అధ్యక్ష పదవి నుంచి ఒక వ్యక్తిని తొలగించడానికి గుంటూరు మార్కెటింగ్ సొసైటీ అధీనంలోవున్న మొత్తం ఎరువుల నిల్వలను వినియోగించడం జరిగిందని శ్రీ ఎన్. వెంకటరత్నం ఆరోపించారు.

మార్కెటింగ్ సొసైటీలు బ్లాక్ మార్కెట్‌లో పాలుపంచుకుంటున్నాయని కాంగ్రెస్ సభ్యురాలు కుమారి ఎం. కమల ఆరోపించారు.

ఎరువుల పేరుతో అధికారులు. అనధికారులు లక్షలార్జించారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. నాథాదాస్ ఆరోపించారు.

ఎరువుల సక్రమ పంపిణీకి కలెక్టరుకు మార్గనిర్దేశనాధికారాన్నివ్వడానికి జిల్లా స్థాయిలో అధికార పక్ష సంఘాలు ఏర్పడాలని శ్రీ కె. నారాయణ. శ్రీ చేకూరి కాశయ్య (కాం) సూచించారు.

తప్పుడు వ్యవహారాలన్నిటికి ఆగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్లు ప్రధానంగా బాధ్యులని శ్రీ కె. నాగిరెడ్డి (ఇండి) ఆరోపించారు.

ఒకే పంపిణీ ఎజెన్సీని ఏర్పాటుచేయాలని శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి. శ్రీ ఏ. పురుషోత్తమరావు, శ్రీ వి. రామకృష్ణ కూడా కోరారు

సావధాన తీర్మానం తర్వాత వచ్చే ముందు ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి కృష్ణ. ఎరువుల విషయంలో అధికారుల తదితరుల అవకతవకలను పేర్కొంటూ నిన్న "ఆంధ్రజ్యోతి లో వెలువడిన వార్తను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు.

ఆ వార్తలో పేర్కొన్న విషయాలు సరిఅయినవి కాదని పేర్కొంటూ శ్రీ సుబ్బారెడ్డి మూడున్నర పేజీల ప్రకటనను చదివారు.

డిసెంబర్ 17 న రాష్ట్రానికి 24 130 టన్నుల ఎరువులు అందాయని. వాటిని వెంటనే వివిధ జిల్లాలకు ఎంపిజీ చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.

ఇతర రాష్ట్రాలకు ఉద్దేశించిన ఎరువులు కూడా ఏ జాగ్రత్తలేవుకు చేరాయని. రాష్ట్రానికి ఉద్దేశించిన ఎరువులను ఇతర రాష్ట్రాలకు మళ్ళించడం జరిగిందనడం వాస్తవ విరుద్ధం అని ఆయన చెప్పారు.

ప్రకాశం జిల్లా విషయం ప్రస్తావిస్తూ శ్రీ సుబ్బారెడ్డి జిఓ వంటకు గాను ఆ జిల్లాకు 2479 టన్నుల నైట్రోజన్ సరఫరాచేయడం జరిగిందని, ప్రస్తుతం రబీ పంటకాలానికి 1751 టన్నులు కేటాయించడం జరిగిందని చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో కేంద్ర విశ్వవిద్యాలయం

ఏర్పాటుచేయాలని అసెంబ్లీలో పలువురు సభ్యుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23 — తగినంత మొత్తంలో ఎరువులు సంపాదించి, పక్షపాతంగా, సమర్థవంతంగా రైతులకు వాటిని పంచి వ్యవసాయాభివృద్ధికి పాటుపడకపోతే రాష్ట్రంలో చాలా అపాయకర పరిస్థితి ఏర్పడగలదని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మి. స్వతంత్ర తెలంగాణా ప్రజా సమితి సభ్యుడు శ్రీ టి పురుషోత్తమరావు మరి పలువురు నేడు శాసనసభలో హెచ్చరించారు.

గవర్నరుకు కృతజ్ఞతా తీర్మానంపై నేడు మూడవరోజటి చర్చ. విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి పి నర్సారెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పై శ్రీ టి. పురుషోత్తమరావు తీవ్ర దాడి ప్రారంభమైంది.

కేంద్ర విశ్వవిద్యాలయాన్ని ఆంధ్ర ప్రాంతంలో నెలకొల్పాలని, శ్రీబి రామరామకృష్ణారావు మంత్రి గా తిరిగి ఉద్యోగంలో నియమించాలని, అవసరమైతే ఆమోదం కూడా ఇవ్వవచ్చు. పి. ఆర్. పి. ని తక్షణం ఆంధ్ర పట్టణాల నుంచి ఉపసంహరించాలి. ఆంధ్ర ఉద్యమకారులపై వున్న కేసులన్నీ ఉపసంహరించాలి. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ఒక్కొక్కదానికి పదివేల రూపాయలు ఇవ్వాలి. నాగార్జున ఇంజనీరింగ్ కాలేజిని తక్షణం నగరం నుంచి విజయవుర తరలించాలి అంటూ శ్రీ శ్రీనివాసులురెడ్డి ఒక జాబితాలా చదువుతున్నట్టు తమ ప్రసంగం ప్రారంభించారు.

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ రాజారాం పదవిలో ఉంటూనే ప్రకటనలు రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేస్తున్నారని, తెలంగాణా ఉద్యమంవల్ల సహాయ మంత్రి, ఆంధ్ర ఉద్యమం కారణంగా క్యాబినెట్ హోదా మంత్రి అయిన శ్రీ రాజారామ్ ఇప్పుడు వెనకబడిన కులాలను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి: శ్రీ రాజారామ్ ఉద్దేశ్యం అది కాదు.

శ్రీనివాసులురెడ్డి: ఆ మాట అతను చెప్పాలి. రెచ్చగొట్టడం తమ ఉద్దేశంకాదని శ్రీ రాజారామ్ వివరించగలిగితే ప్రకటనలు ఉపసంహరించుకోవాలి

ముఖ్యమంత్రి: నేను చెబుతున్నాను చాలు.

ఆ దశలో శ్రీ రాజారామ్ పదవిలో లేడు.

తక్షణమే కేంద్రంతో సంప్రతించి మనకు రావలసిన ఎరువులు తెచ్చుకోవాలి. స్టాక్ బుక్ పద్ధతిని ప్రవేశపెటి, కమతాలనుబట్టి రైతులందరికీ సక్రమంగా ఎరువులు పంపిణీ చేయాలని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మి కోరారు.

అమ్ము నమ్మిన ఒక సిద్ధాంతం కొరకు కౌన్సిల్. అసెంబ్లీ సభ్యత్వాలకు శ్రీ గౌతు లచ్చన్న. శ్రీ రత్నసభాపతి రాజీనామాలు చేసిన అంశం గవర్నర్ విస్మరించడం ఆశ్చర్యకరంగా వున్నదంటూ గవర్నరు ఎందుకు కృతజ్ఞతలు తెలియజేయాలో తమ కర్థం కావడంలేదని శ్రీ టి. పురుషోత్తమరావు అన్నారు.

రాయపూడు, జనవరి 23— సాధిక హిందీ దినపత్రిక "నవభారత్"ను న్యూస్‌ప్రింట్ లభించని కారణంగా నిన్న ప్రచురించలేక పోయినట్లు మేనేజిమెంట్ ప్రకటించింది

పరిపాలనలో అవినీతి: అసెంబ్లీలో పలువురు సభ్యుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23—గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞతలుతెలిపే తీర్మానంపై రెండవరోజు చర్చ వివరాలు నిన్ననే కొంత ప్రచురించాము మరికొన్ని వివరాలు ఈ దిగువ ఇస్తున్నాము:

ఏలేరు రిజర్వాయర్ నిర్మాణానికి వసూలుచేసే లెవీ ఈ సంవత్సరం మే నెల వరకు చెల్లించే విధంగా కల్పించాలని. ఈ బెటర్‌మెంట్ లెవీ మొత్తంలో కొంత తగ్గించడం కూడా అవసరమని శ్రీ వై. సూర్యనారాయణమూర్తి సూచించారు.

సమన్వయ దృష్టితో సబ్సిడీ పథకాన్ని అమలుచేయాలని శ్రీ బి. జనప్ప అన్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ మాట్లాడుతూ సబ్సిడీ పథకానికి ప్రజల మద్దతు లభించిందని గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించడం హర్షాస్పదంగా వుంది. గవర్నర్ ఎక్కడెక్కడ తిరిగి ఈ ప్రజాభిప్రాయాన్ని సేకరించారని ఆమె ప్రశ్నించారు. దీనికి ప్రజల మద్దతు వుందని అని ఆమె హెచ్చరిస్తుండగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు జోక్యం కలుగజేసుకుని— అర్థజ్ఞి. ఇటీవల విజామాబాద్ జిల్లా ఎర్రబస్సు వెళ్ళినప్పుడు ఆమె నామెంట వున్నారు అక్కడ ప్రజలేమి చెప్పారో అడిగండి అని అన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయ్: వెంగళరావుగారు అనేక వాగ్దానాలు చేస్తున్నారు. అవి పచ్చి ఉపన్యాసకుల వాగ్దానాలు కాదుకదా?

ముఖ్యమంత్రి: నిజామాబాద్ పదిలలో శ్రీ వెంగళరావు చాలా మంచివారు అని చెప్పింది. వారు చేసిన వాగ్దానాలు నెరవేరుస్తారని చెప్పింది అధ్యక్షా.

శ్రీమతి ఈశ్వరీబాయ్: వ్యక్తిగతంగా వెంగళరావు మంచివారే. ఆయన మీద ఏమీ లేదు. అని అంటూ ఆమె పేరే అంటాన్ని ప్రస్తావించింది.

ఆంధ్రోద్యమంలో కాంగ్రెసు ప్రత్యేకవాదులు ఆత్మాహుతి చేసుకుంటామని. రాజధానిలో అయిగుపెట్టమని వాగ్దానాలు చేశారు మళ్ళీ వచ్చారు. న్యాయం ఎక్కడుంది అధ్యక్షా? ఇంతమంది ప్రాణాలుతీసినవారిని ఏమి చేయాలి అని ఆమె ప్రశ్నించారు.

శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి

కాంగ్రెసు సభ్యుడు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి తర్వాత పాల్గొంటూ. కృష్ణా జలాల తీర్పువలన రాయలసీమకు, తెలంగాణకు అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రి చూడాలన్నారు

గద్వాల వద్ద కృష్ణానదిపై జూరాల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

శ్రీశైలం ప్రాజెక్టు కేవలం విద్యుత్ ఉత్పాదన కేంద్రంగానే కాకుండా ఇరిగేషన్ ప్రాజెక్టుగా చేపట్టడం. దీనిపై ఉద్యమం ప్రారంభించడానికి రాయలసీమ ప్రజలు సిద్ధంగా వున్నారని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రజబ్ అలీ తన ప్రసంగాన్ని కాంగ్రెసు రాజకీయ ఆర్థిక విధానాలను దుయ్యబట్టేందుకు అధిక భాగం వినియోగించుకున్నారు.

ఆర్థిక రాజకీయాలలో దివాళాకోరుతనానికి కాంగ్రెసు ఏకపక్ష విధానాలే కారణమన్నారు.

ఇతర రాష్ట్రాలలో ప్రస్తుతం జరుగుతున్న ఉపఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోతున్నట్టే ఆంధ్రప్రదేశ్‌లో జరుగబోయే ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోవడం తథ్యమని అన్నారు.

దేశ ప్రజాళికలకు కేటాయించిన నిధులు కాంగ్రెసు ప్రభుత్వాలు దుర్వినియోగానికి, అవినీతికి వినియోగించాయని ఆరోపించారు.

నాగార్జునసాగర్ రెండవ కాలువ ఖమ్మం జిల్లాలోని కల్లేరు వరకు పచ్చేందుకై వచ్చే మూడు సంవత్సరాలలో సంవత్సరానికి 25 కోట్ల రూపాయలు కేటాయిస్తేతప్ప సాధ్యంకాదన్నారు.

కాంగ్రెసు సభ్యుడు డాక్టర్ ఎం. ఆర్. దీన్ ప్రసంగిస్తూ, విశాఖ, గుంటూరు, విజయవాడల అభివృద్ధి గురించి గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించకపోవడం విచారకరమన్నారు. విశాఖకు బృహత్ పథకాన్ని అమలు జరపాలని, "బి". నగరంగా స్థాయి పెంచాలని. ఉక్కు కర్మాగార నిర్మాణానికి అవసరమయ్యే సిమెంట్ పరవరాకు అక్కడే ఒక సిమెంట్ కర్మాగారం నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వెంకటరత్నం నాయుడు ప్రసంగిస్తూ, సబ్సిడీ పథకాన్ని ప్రకటించడం ఆనందదాయకమని అన్నారు. కాగా, ఈ పథకాన్ని అమలుజరుపుటకు అధికారులు ప్రవర్తనలో మార్పురావలసి వుంటుందని అన్నారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు ప్రసంగిస్తూ గవర్నర్ ప్రసంగంలో, "అశాంతికి మూల కారణాలు సమసిపోయేలా ద్వారా సాధించడం సాధ్యమే" అన్న వాక్యాలు చాలా విలువైన వన్నారు. మొన్నటి అల్లకల్లోలాలు కొన్ని సహజ కారణాలవల్ల జరిగాయి వాటిని తొలగించకుండా రాష్ట్రాభివృద్ధిని సాధించడం హర్షాస్పదం అన్నారు.

ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించనిదే మహోన్నత స్థితిని పొందడం సాధ్యంకాదు అని అన్నారు.

సబ్సిడీ పథకం ఈ అసహజ కారణాలను తొలగించుటకు కొంతవరకు దోహదం చేస్తుంది. ఆర్థిక సామాజిక అసమానతలను తొలగించుటకు గతానుభవాలను గమనించి ప్రయత్నించడం మంచిది అని అన్నారు. ఇందుకు ప్రధాన కర్తగా ప్రాంతీయ అభివృద్ధి సంఘాలు ఏర్పాటు చేయడం హర్షదాయకం ప్రభుత్వరంగంలో బడి పరిశ్రమలను కోస్తా, రాయలసీమలలో నెలకొల్పి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణా జలాలను నిల్వచేసుకొనుటకు పులిచింతల ప్రాజెక్టును నిర్మించి గతంలో దెల్లజిల్లాలవారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అయన అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎన్. వెంకటరత్నం తర్వాత పాల్గొంటూ, గవర్నర్ ప్రసంగం తప్పులతడిక ప్రసంగమని అన్నారు. సబ్సిడీ పథకం ప్రజాసమతి పొందింది అనడం ఇంతకన్న సత్యదూరం ఇంకొకటి వుండదు కేంద్ర నాయకులు రాష్ట్ర నాయకులను సబ్సిడీ పథకాన్ని ప్రజలలో ప్రచారంచేయాలని ఎదేదే కోరారు. ఒక్కనాయకుడు ఇంతవరకు ప్రజల వద్దకు పోలేదు వస్తే తెలిసేది అన్నారు

లంబగొండితనం జాతీయ దుర్గుణగా మారిపోయింది. కనీసం మన రాష్ట్రంలో దీనిని నిర్మూలించుటకు "యాంటీ కరప్షన్" మంత్రిగా ఒకరిని నియమించండి. అవినీతి నిర్మూలన శాఖకు పరైన మంత్రి లభిస్తాడాన్ని సంశయాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి ప్రసంగిస్తూ మనకు అవసరమైన ఎరువులు కేంద్రం సరఫరా చేయనప్పుడు కేంద్ర గిడంగులకు ఆహారధాన్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు

మహబూబ్‌నగర్ జిల్లాలో సోమశిలవద్ద అణువిద్యుత్ కేంద్రం నిర్మాణానికి కేంద్రంపై వత్తిడి తేవాలన్నారు.

శ్రీ వీరాంజనేయశర్మ ప్రసంగించిన తరువాత సభ రేపు ఉదయం 8-30 గంటల వరకు వాయిదా వేసినట్టు సభాధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రకటించారు

పిఠాపురం చక్కెర మిల్లుకు కేంద్రం లైసెన్సు

హైదరాబాద్, జనవరి 23— పిఠాపురంలోని మెసర్స్ కిన్నెరపూడి సుగర్ మిల్స్ కేన్ క్రషింగ్ కెపాసిటీని రోజుకు 1 500 టన్నుల నుంచి 2 500 టన్నులకు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సు జారీ చేసింది.

వెనుకబడిన ప్రాంతాల గుర్తింపు

రాష్ట్ర పరిశ్రమల శాఖల మంత్రుల సదస్సు సూచన

న్యూఢిల్లీ, జనవరి 22— జిల్లా ప్రాతిపదికపైగాక, ప్రాంతాల ప్రాతిపదికపై వెనుకబడిన జిల్లాలను పునర్వ్యవస్థీకరించాలని ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రుల సదస్సు సిఫారసు చేసింది.

ప్రస్తుతం వెనుకబడిన జిల్లాలుగా పేర్కొనబడిన కొన్నిటివల్ల, ఇతర జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు కేంద్రం ఇచ్చే పదుపాయాలు అవకాశం లభించకుండా పోయిందని రాష్ట్రమంత్రులు పేర్కొన్నారు.

జిల్లాలకు బదులుగా, ఈ ప్రాంతాలను పరిపాలన సంబంధమైన సరిహద్దులతో విభిన్నం లేకుండా గుర్తించాలని. అక్కడ పరిశ్రమలు నెలకొల్పడానికి అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సదస్సు సిఫారసు చేసింది.

సైఫాబాద్‌లో టెలికమ్యూనికేషన్ భవనాలు

నేడే బ్రహ్మానందరెడ్డిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 22— కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి గురువారంనాడు మూడు గంటలకు సైఫాబాద్ టెలికమ్యూనికేషన్ భవనాలకు, విజయవాడ ట్రంక్ డయలింగ్ చేస్తరణ పథకానికి ప్రారంభోత్సవం విస్తారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహిస్తారు.

అదేవిధంగా విజయవాడ టెలికమ్యూనికేషన్ భవనంలో హైదరాబాద్ ట్రంక్ డయలింగ్ పథకానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ మాగంటి అంకినీడు ప్రారంభోత్సవం చేస్తారు. టెలిగ్రాఫ్స్ డైరక్టరు శ్రీ వి. కామేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

ఢిల్లీలోని 'కేరళహౌస్' దుర్వినియోగం

రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నోటీసు

న్యూఢిల్లీ, జనవరి 22— ఇక్కడ "కేరళ హౌస్"ను అక్రమంగా ఉపయోగించినందుకు 14 లక్షల రూపాయలు అదనంగా చెల్లించవలసిందని కేంద్ర పనులు గృహనిర్మాణాల మంత్రిత్వ శాఖ కేరళ ప్రభుత్వాన్ని కోరింది.

అదే ఒప్పందంలోని షరతులకు విరుద్ధంగా ఆ భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించిందని ఆ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆ విధంగా నోటీసు ఇవ్వడం తనకు ఆశ్చర్యం కలిగించిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ అన్నారు. విశాసానికి మాత్రమే ఆ భవనాన్ని ఉపయోగించాలన్న కేంద్రం వాదంలో ఆయన ఏకీభవించలేదు.

జబల్పూర్ బంద్

జబల్పూరు, జనవరి 23— దాదాపు రెండువేలమంది నాన్-గవర్నమెంట్ సెకండరీ స్కూల్ టీచర్లకు సంఘీభావంగా జబల్పూర్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా నేడు జబల్పూరు పూర్తిబంద్ జరిగింది.

వ్యాపార సంస్థలు రెస్టారెంట్స్, సినిమాహాళ్లు నేడు తెరవలేదు. సిటీ బస్సులు తిరుగలేదు.

గుజరాత్ అల్లర్లలో జనసంఘం పాత్ర

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ దీక్షిత్ ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 22— జనసంఘం హింసను ప్రోత్సహిస్తున్నదని. గుజరాత్‌లో జరిగిన ఇటీవలి అల్లర్లలో పెక్కింటికి దాని మద్దతు వున్నదని కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు ఆరోపించారు

పత్రికల వారితో ఇష్టాగోష్ఠి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుజరాత్‌లో పరిస్థితులను వివరించారు

ప్రజలను రెచ్చగొట్టి, వస్తువుల కొరత ఎదుర్కొనేందుకు "సిండికేట్ కాంగ్రెస్" కూడా విధ్వంస వైఖరిని అవలంబించిందని శ్రీ దీక్షిత్ ఆరోపించారు.

తర్వాత విమానం గుజరాత్ ముఖ్యమంత్రి, సీనియర్ అధికారులను ఢిల్లీ ఆహ్వానించినట్టు ఆయన తెలిపారు.

గుజరాత్‌లో పరిస్థితి అదుపులోనికి రాగలదన్న ఆశాభావాన్ని శ్రీ దీక్షిత్ వ్యక్తం చేశారు

గుజరాత్ అల్లర్ల సందర్భంలో అరెస్టయినవారిలో పెక్కుమంది జనసంఘానికి చెందినవారని నివేదికలు అందాయని శ్రీ దీక్షిత్ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు

మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదంపై ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం కృషి. తన మంత్రిత్వ శాఖ కృషి చేస్తున్నదని శ్రీ దీక్షిత్ చెప్పారు.

ఈ సమస్యపై ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు. అధికారుల సమావేశాలు పెక్కు జరుగగలవని ఆయన అన్నారు.

శ్రీ అద్వాని తిరస్కృతి

గుజరాత్ అల్లర వెనుక తమ పార్టీ కలదని కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చేసిన ఆరోపణను జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని తిరస్కరించారు గత 15 రోజులలో రాష్ట్రంలో జరిగిన

"ధరల పెరుగుల రేటులో మందగింపు"

బ్యాంకి వడ్డీ విధానానికి చవాన్ సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 23— దేశంలో ధరలు పెరుగుదల కొంతవరకు తగ్గుముఖం పట్టిందని కేంద్ర ఆర్థికమంత్రి యశ్వంత్ బి. చవాన్ అభిప్రాయపడుచున్నది

రిజర్వ్ బ్యాంకి వడ్డీపై నిషేధాలు విధించిన పరిణామం డబ్బు చలామణి తగ్గినట్టుకూడా అది భావిస్తున్నది

ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ రిజర్వ్ బ్యాంకి వడ్డీ విధానాన్ని సమర్థించారు.

మార్పులకు అనువుగా వుండే విధానాన్ని అవలంబిస్తూ, ఎగుమతులకు ప్రోత్సాహకరంగా వడ్డీని సమీకూర్చే పద్ధతిని బ్యాంకి అమలుపరిస్తున్నందుకు శ్రీ చవాన్ తన సంతృప్తి వెల్లడించారు.

వర్ధమాన దేశాలకు ప్రపంచ సంస్థ తోడ్పాటు

వర్ధమాన దేశాలు పెట్రోల్ దిగుమతి చేసికొని, హెచ్చు మొత్తాలను విదేశాలకు చెల్లించడంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి దీర్ఘకాలిక విధానాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ త్వరలో రూపొందించగలదన్న ఆశాభావాన్ని నేడు ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ వ్యక్తంచేశారు.

ప్రభుత్వంలోని అవినీతి క్షాళన

శాసనమండలిలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాదు జనవరి 23— పరిపాలనా యంత్రాంగంలోను, అధికారులలోను, రాజకీయ నాయకులలోను పేరుకుపోయిన అవినీతి, లంబగొండితనం, అక్రమ పక్షపాతాలను ఖండన చేయనిదే రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదని శాసనమండలిలో నిన్న సభ్యులు ప్రతిపక్ష, కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

జనసంఘం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ మొన్నటి ప్రసంగాన్ని నిన్న పూర్తి చేశారు.

పట్నూరి పథకం అమలులో ప్రభుత్వం తీసుకునే చర్యలపైననే రాష్ట్ర సమైక్యత ఆధారపడి వుంటుందని శ్రీ వాలుడుగు వెంకట్రావు అభిప్రాయం వ్యక్తం చేశారు

రాజధానిలో నెలకొల్పే కేంద్ర విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం అన్నారు.

ఎరువుల సరఫరాను మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారా చేయాలని శ్రీ పి. రాజగోపాల నాయుడు అన్నారు.

శ్రీ పి. వి. రావువారిం. శ్రీ చింతమనేని భావయ్య కూడా ప్రసంగించారు.

వేతన సంఘం సిఫారసులు

మిగిలిన తరగతుల వారి విషయంలో త్వరలో కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ జనవరి 23— కేంద్రోద్యోగులలో మిగిలిన తరగతులకు సంబంధించి వేతన నిర్ణయం సంఘం చేసిన సిఫారసులపై ప్రభుత్వం తన నిర్ణయాలను పార్లమెంటులో జరుగబోవున్న బడ్జెట్ సమావేశానికి ముందే ప్రకటించవచ్చునని తెలుస్తున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ విన్న పత్రికల వారితో మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలు ప్రారంభించే ముందే ప్రకటన చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

అవామీ పార్టీ అధ్యక్షునిగా కమారుజ్జమాన్ ఎన్నిక

ఢాకా, జనవరి 23— బంగ్లాదేశ్ పాలకపక్షం అవామీ లీగ్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ ఎ. ఎం. కమారుజ్జమాన్ ఎన్నికయ్యారు.

మొన్న జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ప్రధాని ముజిబుర్ రహ్మాన్ పార్టీ అధ్యక్షుడు. ప్రధానగా రెండు ఎదవులు నిర్వహించలేనని తెలియ జేసిన వలితంగా ఈ ఎన్నిక జరిగింది.

జనవాక్యం

మెట్రిక్ లెక్కల పరీక్షా పత్రం

మెట్రిక్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు అందరు ప్రయివేటు అభ్యర్థులే. వారికి లెక్కల ప్రశ్నా పత్రం తక్కిన వాటివలె అందుబాటులో వుండడంలేదు ఈ కారణంగా చాలమంది పరీక్షలో ఉత్తీర్ణులు కాలేకపోతున్నారు.

ఇటీవల జరిగిన పరీక్షలో 1 (ఎ) "కారణాంకములు వ్రాయుము అనడానికి బదులు "కారకములు గుర్తింపుము" అనేప్పటికి విద్యార్థులు తికమకపాలై పోయారు 2 (బి) లో రోజుకు 50 కిలోమీటరుకు బదులు. 40 అని ఇచ్చారు ఇంగ్లీషులో 50 అనే వున్నది అలాగే 3 బి)లో రు. 7427 అనడానికి బదులు రు 427 అని మాత్రమే వున్నది నాలుగవ లెక్క విద్యార్థిని తికమక పెట్టినది ఐదవ లెక్కలో "పీనఃపుణ్యము"కు బదులు "ఆ వృత్తి అన్నారు.

హైస్కూలులో పదవ తరగతికి సమానమయిన ఈ పరీక్షకు మొదటిదానికంటే కష్టంగా పరీక్షపత్రాన్ని ఇచ్చినారు. ప్రయివేటు విద్యార్థులను ఎరికపోలులో తికమకలు పెట్టకుండా పరీక్ష ఎత్తాన్ని ఇచ్చేట్టు చూడవలసిందిగా మహిళా విద్యార్థులకు ఈ పేపరు మరీ విరాళజనకముగా వుంటావుంది అని కోరుతున్నాము.

రోకాల చిరంజీవిరావు,
ప్రెసిడెంట్ ఆంధ్ర ట్యూటోరియల్ టీచర్స్ అసోసియేషన్

తూర్పుగోదావరి జిల్లాలో రోడ్లు

తూర్పుగోదావరి జిల్లాలోగల ప్రధానమైన రోడ్లు హైవేలు 1 మామిడికుదురం-పిఠాపురం (2) మండపేట-అంగర మధ్యగల రోడ్లు ఇవి వ్యాప్తిగా పాడైనవి, ఈ రెండు హైవేల పరిస్థితి గురించి రాజకీయ నాయకులు గాని, అధికారులుగాని శ్రద్ధ తీసుకోవడంలేదు ఈ రోడ్లపై ప్రయాణం దుర్భరంగా వున్నది కాన ప్రయాణీకుల అవస్థను గుర్తించి శ్రద్ధతీసుకొని వెంటనే కొత్త రోడ్లు వేయించగలరని ఆశిస్తాను

పారిన సూర్యధనుర్రావు,
ఆంధ్రసేన ఉపాధ్యక్షుడు, ఏడిద

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి సౌకర్యాల కల్పన

తూర్పుగోదావరిజిల్లా గ్రామోద్యోగసమితి కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జనవరి 23 — 15 సంవత్సరాల క్రితం కాకినాడలో స్థాపించిన తూర్పుగోదావరి జిల్లా ఖాదీ గ్రామోద్యోగ సమితి జిల్లాలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యాధికులకు, నిరక్షరాస్యులకు ఉపాధి సౌకర్యాలు కల్పించడంలో ఎంతో తోడ్పడింది ఇటీవల తమ పర్యటనలో ముఖ్యమంత్రి శ్రీ డి. వెంగళరావు సమితి కృషిని ప్రస్తుతించి, సమితి కార్యక్రమాల విస్తరణకు సాధ్యమైన మేరకు ఆర్థిక సహాయం అందించగలమని హామీ ఇచ్చారు.

నూలు వడకడం ఖాదీదుస్తులు నేయడం, పువ్వులహారాలు తయారుచేయడం మొదలైన పనులద్వారా ఈ సమితి దాదాపు రెండు వేలమందికి ఉపాధి కల్పిస్తున్నది.

గ్రామాలలో అల్యూమినియం, చర్మ పరిశ్రమలు వడ్రంగం యూనిట్లు నెలకొల్పడానికి సమితి యోచిస్తున్నట్టు కార్యదర్శి శ్రీ ఎం రామారావు తెలియజేశారు.

కత్తిపూడిలో పాలశీతల కేంద్రం

ఏర్పాటు ప్రతిపాదన వున్నట్టు తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ వెల్లడి

ప్రత్తిపాడు, కింభపరం సమితుల రైతుల సౌకర్యంకోసం కత్తిపూడిలో పాలశీతల కేంద్రం ఏర్పాటుచేసే ప్రతిపాదన కలదని తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ రంగాచారి తెలియజేశారు

తూర్పు గోదావరిజిల్లా "క్యాటిల్ బ్రీడర్స్ అసోసియేషన్"కు కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పశువైద్య శాఖాధికారి డాక్టర్ కె. హనుమంతరావు అసోసియేషన్ లక్ష్యాలను వివరించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎస్. సంజీవరావు అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు కె కోటయ్య, డి. సంజీవరెడ్డి, టి. రామారావు, పి సూర్యనారాయణమూర్తి, వై. నారాయణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

సంక్రాంతి సంగీతోత్సవం

కాకినాడ సంగీత విద్వత్ సభ ఆధ్వర్యంలో ఇక్కడి సూర్యకళామందిర్‌లో సంక్రాంతి సంగీతోత్సవం జరిగింది. జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్ రంగాచారి ఈ కార్యక్రమాలను ప్రారంభించారు.

ప్రముఖ వాద్యకళా విద్వాంసులు జనాబ్ షేక్ లాల్‌సాహెబ్, వీణా విద్వాంసురాలు పి. పద్మావతి, సంగీతకారుడు శ్రీ ఎం ఎల్. నరసింహం జనవరి 13వ తేదీ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

జనవరి 16 న డి సూర్యకుమారి మద్రాసుకు చెందిన ఎం జగన్నాథం, జనవరి 17 న ఏ లలితాదేవి మద్రాసుకు చెందిన మంజూషణి వీణా పాల్గొన్నారు. జనవరి 18 న ఎస్ అప్పలాచార్యులు వీణ కచ్చేరి చేశారు.

భీమవరంలో శ్రీ చదలవాడ నారాయణరావుకు సన్మానాలు

భీమవరం, జనవరి 23 — శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దసరా వార్షికోత్సవాల సందర్భంగా మొన్న స్థానిక శ్రీ దేవీ దాసభక్త సమాజంవారు శ్రీ కొటికలపూడి గోవిందరావు కళామండపంలో శ్రీ చదలవాడ నారాయణరావును "నటశిరోమణి" బిరుదుతో సన్మానించారు.

సభకు శ్రీ బొండా సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు శ్రీ చెరుకువాడ వెంకట సుబ్బారావు శ్రీ నారాయణరావును సరిపడయం చేశారు. డాక్టరు పి వి. శేషరావు, శ్రీ ఎం. జి రామారావు శ్రీ ఎం. వేటుమాదపస్వామి శ్రీ నారాయణరావు నటన విశిష్టతను ప్రశంసించారు.

శ్రీ గంధి అప్పారావు, శ్రీ నారాయణరావు చిత్రాన్ని ఆవిష్కరించారు.

శ్రీ సత్యనారాయణమూర్తి శ్రీ నారాయణరావు సన్మానసందేశాలను ఆవిష్కరించారు. శ్రీ గంగుమోలు కృష్ణారావు సూతనవస్త్రాలను బహూకరించారు స్వామి చిరంతనానంద ఆశీర్వదించారు శ్రీ పి. ప్రకాశరావు వందనసమర్పణతో సభ ముగిసినది.

శ్రీ చదలవాడ నారాయణరావును స్థానిక ఫిలిం ఫాన్సు వారుకూడా బ్యాగరాజభినయంలో సత్కరించారు. సభకు శ్రీ వాలెపు నరసింహం అధ్యక్షత వహించారు సభలో శ్రీయుతులు చెరుకువాడ వెంకట సుబ్బారావు, బెజవాడ బాబ్జి భట్టిప్రోలు మధుసూదనరావు మాట్లాడారు

హైదరాబాద్‌లో శ్రీ రామానందతీర్థ ద్వితీయ వర్ధంతి

హైదరాబాద్, జనవరి. 23— ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు స్వామి రామానందతీర్థ ద్వితీయవర్ధంతి నిన్న ఇక్కడ గాంధీ భవన్‌లో స్వాతంత్ర్యయోధుల సంఘం ఆధ్వర్యాన జరిగింది.

శ్రీయుతులు ఉమ్మెత్తల కేశవరావు కె. లక్ష్మీనారాయణ ప్రభృతులు ఈ సందర్భంగా ప్రసంగించారు.

కల్లూరి సుబ్బారావు స్మారక వ్యవసాయ సాంకేతిక కళాశాల

శ్రీ సంజీవరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం జనవరి 23— లోకసభ మాజీ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల కాలధర్మంచెందిన "పద్మశ్రీ" కల్లూరి సుబ్బారావు చిత్రాన్ని మొన్న ఇక్కడ ఆవిష్కరిస్తూ శ్రీ సుబ్బారావు స్వాతంత్ర్య పోరాటంలో పాలొని దేశస్వాతంత్ర్యాన్ని, స్వరాష్ట్ర నిధిని కనులారా కాంచి నాటి యువకులైన తమకు రాజకీయ గురువు అయారని జోహారులర్పించారు.

శ్రీ సుబ్బారావు స్మారక చిహ్నంగా గ్రామీణ వ్యావసాయిక సాంకేతిక కళాశాలను ప్రారంభించవలెనని ఇందరు స్థానిక విద్యావిమానులు శ్రీమంతులు తొడ్పడవలెనని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

మాజీ మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య లయన్స్ క్లబ్ ప్రెసిడెంటు శ్రీ ఎం. వి. వి. చలం ప్రభృతులు కూడ శ్రీ సుబ్బారావు సేవలను ప్రశంసించారు. శ్రీ కె వెంకటనారాయణరావు వందన సమర్పణం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సంతాప సందేశాలను పంపారు.

సంతాపసభ

హిందూపురం, జనవరి 23— స్థానిక బాబాజీ కళాసేవా సమితి మొన్న ప్రసిడెంటు శ్రీ అర్యనారాయణ వర్మ అధ్యక్షతన సమావేశమై ఇటీవల కన్నుమూసిన కళాతపస్వి "పద్మశ్రీ" చిత్తూరు వి.నాగయ్య స్మృతికి జోహార్లు అర్పించారు.

జయప్రదమైన 'డాఫొడిల్-2' ప్రయోగం

భోపాల్, జనవరి 23—ఇరువురు వ్యక్తులతో "డాఫొడిల్-2" బెలూన్‌ను మొన్న ఉదయం జయప్రదంగా ప్రయోగించారు

ప్రపంచ ప్రఖ్యాత బెలూనిస్టు జులియస్ నాట్. భారత బెలూనింగ్ క్లబ్ కార్యదర్శి శ్రీ విశ్వజిత్ ఉగ్రప్తా ఆ బెలూనుతోపాటు 5,400 మీటర్ల ఎత్తుకు పెళ్ళి ఇక్కడికి 48 కిలోమీటర్ల దూరంలో రైసెన్ వద్ద క్షేమంగా భూమిపైకి దిగారు

భారత, బ్రిటన్ దేశాల జాతీయ జెండాలతో కూడిన నీలం, ఎరుపు తెలుపుచారలు కలిగిన ఈ బెలూను ప్రయోగ సమయంలో వాతావరణం చాలా అనుకూలంగా వుంది.

ప్రపంచం రికార్డు 36 000 అడుగుల ఎత్తును దాటి వెళ్ళే సంకల్పంతో రేపు మరొక ప్రయత్నం చేయనున్నారు.

"సంసారం-సాగరం" యూనిట్ పాలకొల్లు సందర్శన

పాలకొల్లు, జనవరి 23—"సంసారం-సాగరం" చిత్రం విడుదల సందర్భంగా నిర్మాత శ్రీ రాఘవ, దర్శకులు శ్రీ దాసరి నారాయణరావు సంగీతదర్శకులు శ్రీ రమేష్ నాయుడు పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లు మారుతీ సినిమా థియేటరుకు వచ్చినపుడు థియేటర్ యజమాని శ్రీ చుండూరి వేంకట నారాయణరావు ప్రేక్షకుల సమక్షాన యూనిటుకు అభినందనపత్రం ఏర్పాటుచేశారు. శ్రీ "పుష్యమి" మాట్లాడారు

మునిసిపల్ కమిషనరు శ్రీ ఎ. సుబ్బారావు, రాధమ్మ పెళ్ళి చిత్రం నిర్మాత శ్రీ మామిళ్ళయ్య వేదిక నలంకరించారు దర్శకులు శ్రీ దాసరి, సంగీత దర్శకులు శ్రీ రమేష్‌నాయుడు ప్రసంగించారు.

"రాధమ్మ పెళ్ళి" యూనిట్ తరపున శ్రీ ఇయ్యపు రామచంద్రరావు, శ్రీ పెమ్మి నెట్టి వెంకన్న తేనీటివిందుచేశారు.

మంత్రి శ్రీ రాజారాం

హైదరాబాద్, జనవరి 23—విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ జి రాజారాం జనవరి 25న రాంపూర్ వెళ్ళి తిరిగి అదే రాత్రి హైదరాబాద్ చేరుకుంటారు.

వాగన్ల కొరతవల్ల విశాఖ రేవులో ధాన్యాల నిల్వ

విశాఖపట్నం, జనవరి 23 — విశాఖపట్నం రేవులో దిగుమతి చేసుకున్న ఆహారధాన్యాలు, ఎరువులు పేరుకు పోవడానికి వ్యాగన్ల కొరత ఇటీవలి లోకోస్పిబంది సమ్మె కారణాలని భారత ఆహార సంస్థ సమ్మిళిత వర్గాలు నిన్న ఇక్కడి తెలియజేశాయి.

అక్టోబరు — డిసెంబరు నెలలో 2 94 లక్షల టన్నుల గోధుమలు ఎరువులు దిగుమతి చేసుకొనగా, 2 44 లక్షల టన్నులు మాత్రమే రేవునుంచి తరలింపబడ్డాయి

ఈ పోరుకు సంబంధించినంతవరకు ముందెన్నడు జరగని రీతిలో నవంబర్ నెలలో నౌక నుంచి 1 2 లక్షల టన్నుల సరకును కిందికి దింపడం జరిగిందని ఆ వర్గాలు తెలియజేశాయి.

రేవులో ఆహారధాన్యాలు, ఎరువులు పేరుకు పోవడానికి తగినంతగా కార్మికులను నియమించకపోవడం, గిడ్డంగులను పూర్తిగా వినియోగించుకొనకపోవడం కారణాలు కావని ఆ వర్గాలు పేర్కొన్నాయి

జనాభా పెరుగుదలపై కర్నూలులో సదస్సు

కర్నూలు, జనవరి 23— హైస్కూలు జూనియరీ కాలేజి టీచర్లకోసం, మొన్న ఇక్కడి గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజిలో ఎస్ వి. యూనివర్సిటీ బృందంవారి జనాభా అధ్యయన కేంద్రం ఆధ్వర్యాన "జనాభా పెరుగుదల" గురించి నిర్వహించబడిన గోష్ఠి కర్నూలులో నివిరీజినల్ కుటుంబనియంత్రణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీమతి కె. పుష్పవతిదేవి ప్రారంభిస్తూ జనాభా పెరుగుదలవల్ల తలెత్తే ఎతిపిడుల గురించి ప్రస్తావించారు. వాటి నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి అడిగి కొన్ని సూచనలు చేశారు.

ఈ కార్యక్రమానికి స్థానిక మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు తొలుత వెంకటేశ్వర యూనివర్సిటీ పరిశోధన విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. ఎల్. ఎన్. రెడ్డి అతిథులను సభికులకు స్వాగతం చెప్పారు.

కర్నూలు జిల్లా విద్యా శాఖాధికారిణి కూడా సదస్సులో పాల్గొన్నారు

సెమినార్‌లో శ్రీయుతులు సోహన్ లాల్ నగరా, వి ఎల్. ఎన్. రెడ్డి పాల్గొన్నారు. శ్రీ ఎస్. ఎల్. నగరా వందన సమర్పణ చేశారు.

సల్లూండ జిల్లాలో ఎరువుల కొరతపై విమర్శ

హైదరాబాద్, జనవరి 23— సల్లూండ జిల్లాలో అధిక దిగుబడి పంగాడాలువేసిన రైతులకు కూడా ఎరువులు లభించడంలేదని. బ్లాక్ మార్కెట్‌లో మాత్రం ఎరువులు పుష్కలంగా అభిస్తున్నాయని సూర్యాపేటకు చెందిన సాంఘిక కార్యకర్త, స్వాతంత్ర్య యోధుడు శ్రీ కె రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.

రాజధానిలో కేంద్ర విశ్వవిద్యాలయం

పరిశీలనకు కమిటీ రాక

హైదరాబాదు, జనవరి 23— రాజధానిలో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించి వివిధ అంశాల పరిశీలనకు నియమించిన కమిటీ బుధవారంనుంచి ప్రభుత్వ ప్రతినిధులు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, ఇతరులతో చర్చలు ప్రారంభిస్తుంది

కమిటీ చైర్మన్, విశ్వవిద్యాలయాల గ్రాంట్స్ కమిషన్ చైర్మన్‌అయిన డాక్టరు డి.ఎస్ కొఠారి నిన్నటికి ఇక్కడికి వచ్చారు

మూడు రోజులపాటు ఇక్కడవుండే లోపే గ్రంథాలయోద్యోగులకు వేతనాల నిమిత్తం నాలుగురోజుల క్రితం కొమ్మిరి లక్షం రూపాయలు విడుదలచేసినట్టు మంత్రి శ్రీ దేవానందరావు నిన్న శాసన మండలిలో తెలియజేశారు.

గ్రంథాలయోద్యోగుల సర్దుబాటును ప్రొవిజనలైజ్ చేయగలమని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ పి. భుజంగరావు, శ్రీ కె. కోటేశ్వరరావు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై జవాబుగా మంత్రి ప్రకటనచేస్తూ, పైవిషయం తెలిపారు.

శ్రీ తిమిడిపాటి కృష్ణమోహన్ వాయిదా తీర్మానానికి విద్యుత్ శక్తిశాఖ మంత్రి శ్రీ జి రాజారాం జవాబిస్తూ, గత నవంబరులో ఉద్యోగుల నాయకుడు శ్రీ ఎస్ ఎ ఎస్. కామేశ్వరరావు ఆత్మహననం చేసుకున్న పరిస్థితులను వివరంగా తెలుపుతూ ప్రకటన చేశారు.

అపరేషనల్ రీసెర్చి సొసైటీ కొత్త కార్యవర్గం

హైదరాబాదు, జనవరి 23—ఇండియన్ ఆపరేషనల్ రీసెర్చి సొసైటీ హైదరాబాద్ విభాగం వార్షిక సమావేశం మొన్న హోటల్ పసోవర్‌లో జరిగింది.

శ్రీ ఎం వరదరాజన్‌ను ఈ ఏడాది కూడా అధ్యక్షుడిగా వుండాలని కోరడానికి సమావేశం ఎకగ్రీవంగా నిశ్చయించింది.

ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎ. వి. శ్రీనివాస్, కార్యదర్శిగా శ్రీ కె రామకృష్ణ, కోశాధికారిగా శ్రీ ఆర్. ఎన్. అగర్వాల్ ఎన్నికయ్యారు.

సగరం సమితిలో తక్కావీ ఋణాల బకాయిల వసూళ్లు

సగరం, జనవరి 23-తక్కావీ ఋణాల బకాయిల వసూలుకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డిసెంబరు ఒకటి నుంచి జనవరి 15 వరకు జరిగిన కాలంలో సగరం పంచాయతీ సమితి బి. డి. ఓ శ్రీ సి. మాధవరావు సిబ్బంది తోడ్పాటుతో రెండు లక్షలకు పైగా ఋణాలు వసూలుచేశారు

ఎర్రఎహాడీ, గంగుకుంటి గ్రామాలలో మాటికి నూరు శాతం ఋణాల బకాయిలు వసూలయ్యాయి ఈ రెండు గ్రామాలు అదనంగా అయిదేసి బస్తాల చొప్పున ఎరువులు సరఫరా చేయడం జరిగింది

ఆకాశవాణి

శుక్రవారం, జనవరి 25

విజయవాడ

ము॥ 11-45 ఉదయం ప్రాతఃకాల సాతకాలాలకు బహుమతి—విజయనగర రాయములు ప్రసంగం డి ఆర్ కె శాస్త్రి. 12-05 వైణ సుబ్రహ్మణ్యం. వేణువు 1-20 చిత్రతరంగిణి 1-30 అడుగుజాడలు: పటాలు వైవాహిక వయస్సు. ప్రసంగం వి రామలక్ష్మి. దిశాధిక్తి గేయాలు. రేపటికి దినోత్సవ కార్యక్రమం సా॥ 7-15 'అగ్రమార్కెట్' గ్రేడింగ్‌వల్ల లాభాలు- సంభాషణ 8-00 నడుస్తున్న చరిత్ర. 8-10 ఈ మాసపు పాట: "మనం నిమిషమే" రచన. సంగీతం: రజని పాడినవారు: పోలేటి 8-15 రాష్ట్రపతి సందేశం. 8-15 డి వి ఎస్ ఆర్ మూర్తి ఆంగ్ల ప్రసంగ

హైదరాబాద్—ఎ

ఉ॥ 8-20 మీరాక్షి రామనాథన్. మ॥ 1-10 ఎ రామాంజనేయులు: నాదస్వరం సా॥ 6-30 వాతావరణ పరిస్థితి మారుతుంది. ప్రసంగం 8-15 రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రిపబ్లిక్ దినోత్సవ సందేశం. తెలుగు అనువాదం. 8-45 మధుర స్మృతులు. 9 15 చిత్రమిది 9-30 జాతీయ కవిసమ్మేళనం

హైదరాబాద్—బి

ఉ॥ 8-10 కర్ణాటక సంగీతం. 8-25 చిత్రమిది. 9-00 సినీ లెనర్తి : నీతారి అలీ బాబ్సీనీ : షెహనాజ్. మ॥ 2-20 పిల్లలగానం. 2 30 ఫుడీస్ : మహమ్మదిక్ ముదీన్‌ఖాన్ సా॥ 5-30 సుగమ సంగీత్ 7-05 కరాటక సంగీతం. 7-20 కల్పవల్లి

మద్రాస్ — ఎ

ఉ॥ 7-25 తిరుప్పి లోకనాథన్. ఎస్ సరోజ 7-45 అ. కె శ్రీకంఠన్: గాత్రం. 9-04 చిత్రగానం. మ॥ 12-50 ఎస్. కె: వెణువు. 1-30 కె ఎ. స్వామినాథన్: నాదస్వరం. 2-30 ఎ. మత్తియ్య: వీణ 3-04 కమలా చంద్రదాసు. సా॥ 8-04 దేశభక్తి గీతాలు. 8-15 రాష్ట్రపతి సందేశం. 8-55 లీలావతి గోపాలకృష్ణన్ 9-15 సి సరోజ సి లలిత

మద్రాస్ — బి

ఉ॥ 7-15 సంగీత మంజరి: గోపాల వింపతి మణి కృష్ణస్వామి మ॥ 12-40 వారాలలకు — జగదీశ్ తండ్రిలోన్ ప్రసంగం: పి యు ప్రకాశ్. పాల్గొన విద్యార్థి: పి వి రత్న. సా॥ 9-15 స్పాట్ లైట్. 9-30 పాశ్చాత్య సంగీతం.

జయప్రదమైన 'డాఫొడిల్-2' ప్రయోగం

భోపాల్, జనవరి 23—ఇరువురు వ్యక్తులతో "డాఫొడిల్-2" బెలూన్‌ను మొన్న ఉదయం జయప్రదంగా ప్రయోగించారు

ప్రపంచ ప్రఖ్యాత బెలూనిస్టు జులియస్ నాట్. భారత బెలూనింగ్ క్లబ్ కార్యదర్శి శ్రీ విశ్వజిత్ ఉగ్రప్తా ఆ బెలూనుతోపాటు 5,400 మీటర్ల ఎత్తుకు పెళ్ళి ఇక్కడికి 48 కిలోమీటర్ల దూరంలో రైసెన్ వద్ద క్షేమంగా భూమిపైకి దిగారు

భారత, బ్రిటన్ దేశాల జాతీయ జెండాలతో కూడిన నీలం, ఎరుపు తెలుపుచారలు కలిగిన ఈ బెలూను ప్రయోగ సమయంలో వాతావరణం చాలా అనుకూలంగా వుంది.

ప్రపంచం రికార్డు 36 000 అడుగుల ఎత్తును దాటి వెళ్ళే సంకల్పంతో రేపు మరొక ప్రయత్నం చేయనున్నారు.

రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య సమ్మె సన్నాహాలు

కార్యాచరణ కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 22— దేశం మొత్తంలోగల రైల్వేలలో మార్చి మాసాంతం నుంచి సమ్మె జరిపే నిమిత్తం కృషి చేసేందుకు భారత రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేసింది.

బోనస్, వేతన నిర్ణయ సంఘం సిఫారసుల విషయంలో ప్రభుత్వంనుంచి సరైన జవాబు లభించని దృష్ట్యా ఈ కార్యాచరణ కమిటీని సమాఖ్య వర్కింగ్‌కమిటీ ఏర్పాటు చేసింది

రైల్వే కార్మికుల కోర్కెలు అంగీకరించే నిమిత్తం ప్రధాని జోక్యం చేసుకోవాలని వర్కింగ్ కమిటీ విజ్ఞప్తిచేసింది.

ట్రాక్టర్ల దిగుమతిపై నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 22— వ్యవసాయ, కాగితం, జౌళి పరిశ్రమలకు సంబంధించిన యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించడం భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి ఎ పాయ్ నేడు తన మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘ సమావేశంలో సభ్యులకు హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

అయితే, సూపర్‌సీడింగ్ పరిశ్రమలకు ఈ నిషేధం వర్తించదని అయినవెప్పారు.

ఈ సమావేశం నేటి ఉదయం ఇక్కడ జరిగింది అయిదవ ప్రణాళిక కాలంలో వ్యవసాయ పరిశ్రమకు 147 యూనిట్లు అవసరమౌతాయని. దేశంలోనే వాటిని తయారు చేయడం జరుగుతుందని, మంత్రి తెలియజేశారు

తమ మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న ఎన్నో పరిశ్రమలలో ఈ సంవత్సరం ఎనిమిది కోట్ల రూపాయలు లాభం వస్తుందని భావిస్తున్నట్టు శ్రీ పాయ్ చెప్పారు. గతసంవత్సరం ఈ పరిశ్రమలలో 13 కోటి రూపాయలు నష్టం వచ్చింది 1973-74 ఆర్థిక సంవత్సరంలో 427 కోట్ల రూపాయల ఉత్పత్తులు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యాన్ని సాధించగలమన్న విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు

ట్రాక్టర్ల దిగుమతికి అనుమతి ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్టు శ్రీ పాయ్ ప్రకటించారు. పశ్చిమప్రాంతంలో ట్రాక్టర్ల ఉత్పత్తి 35 నుంచి 40 వేలవరకు పెరుగుతుందనీ, కొన్ని పొరుగు దేశాలకు ట్రాక్టర్లు ఎగుమతి చేసేదిశలో దేశం పుంజుకుందని ఆయన చెప్పారు.

రవాణా వాహనాల ఉత్పత్తి పెంపుదలకు శ్రద్ధ వహించినట్టు అయన తెలియజేశారు.

శ్రీ బిజూపట్నాయక్ నామినేషన్ దాఖలు

భువనేశ్వర్, జనవరి 22— ఒరిస్సాలో అసెంబ్లీకి జరుగనున్న మధ్యంతరం ఎన్నికలలో నేడు 18 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో ప్రగతి వార్తా నాయకుడు శ్రీ బిజూపట్నాయక్ ఒకరు.

నామినేషన్లకు మొదటి రోజైన నేడు శ్రీ పట్నాయక్‌తోపాటు ఇద్దరు మాజీ మంత్రులు కూడా నామినేషన్లుదాఖలుచేశారు శ్రీ పట్నాయక్ కటక్‌నుంచి రాజనగర్ నుంచి పోటీ చేస్తున్నారు.

ఒరిస్సాలో 135 సీట్లకు కాంగ్రెసు పోటీ

న్యూఢిల్లీ, జనవరి 22— ఒరిస్సాలో 147 అసెంబ్లీ స్థానాలనుగాను కాంగ్రెస్ పార్టీ 135 సీట్లకు పోటీ చేయవచ్చు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 24న జరుగుతాయి.

12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ సి. పి. ఐ కి వదిలిపెట్టింది.

గ్రంథాలయోద్యోగులకు తొమ్మిదిలక్షలు మంజూరు

కౌన్సిల్‌లో మంత్రి శ్రీ దేవానందరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 23— రాష్ట్రంలోని గ్రంథాలయోద్యోగులకు వేతనాల నిమిత్తం నాలుగురోజుల క్రితం తొమ్మిది లక్షల రూపాయలు విడుదలచేసినట్టు మంత్రి శ్రీ దేవానందరావు నిన్న శాసన మండలిలో తెలియజేశారు.

గ్రంథాలయోద్యో

నిర్యాణము



శ్రీ వారిసెట్టి సుబ్రహ్మణ్యం

(ఆశేష ప్రజానీకపు ఆప్తమిత్రుడు)

ది. 14-1-74న కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను దుఃఖసాగరమునముంచి పరమపదించినారని తెలియజేయుటకు విచారించుచున్నాము.

పెద్దకర్మ ది. 28-1-74 న తెనాలిలో మా స్వగృహమందు జరుగును. గాన ఎల్లరకు తెలియపర్చుటయైనది.

ఇట్లు,
వారిసెట్టి వీరశేఖరరావు (అన్న).
కమలకుమారి (భార్య).
నాగమ్మ (తల్లి) మరియు బంధువులు-మిత్రులు.
తెనాలి, 21-1-74.

UNION PUBLIC SERVICE COMMISSION
NATIONAL DEFENCE ACADEMY
EXAMINATION, DECEMBER 1973

The Union Public Service Commission have decided to hold re-examination in English paper for all candidates who were admitted to the National Defence Academy Examination, December 1973 at Cuttack Centre. The re-examination will commence at 10-00 A. M. on 19th February, 1974. Intimation to each candidate to take the re-examination at the Cuttack Centre (Orissa School of Engineering, Cuttack) has been sent by registered letter. Any candidate who has not received intimation of re-examination Should get in touch with the Secretary, Union Public Service Commission, New Delhi-110011, immediately. davp 560 (45)/73



వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్తమా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్.వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవామేహం, ఆస్తమా, దగ్గు, రొమ్ముకానం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించే వేళలు : ఉ॥ 8 నుండి 12. సా॥ 2 నుండి 4 వరకు.
సంప్రదింపునకు ఫీజు రు. 3-00.

ప్రతి నెల	బసచేసే ప్రదేశము
24	గుంటూరు-ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్.
25	చీరకూరిపేట- ఉడిపి లాడ్జి, ఆంధ్ర బ్యాంకు ఎదుట.
26	ఒంగోలు-హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు-శ్రీ కోమల లాడ్జి, జె. జి. పీటి.
28	తిరుపతి-హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ దగ్గిర.
29	చిత్తూరు-ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హై రోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
PALAINI-624601, Tamil Nadu

జిల్లా పరిషత్, ఖమ్మం
అడ్వరుటైజుమెంటు నోటీసు

1974 ఫిబ్రవరి మొదటి వారంలో ఖమ్మంలో జరుగు డిస్ట్రిక్టు పంచాయతీరాజ్ స్పోర్ట్స్ మీట్ అండ్ యూత్ ఫ్యాటి పండర్యంగా విషదల చేయబడే సావనీర్‌లో ప్రకటించుటకు ప్రకటనలు జిల్లా పరిషత్, ఖమ్మం వారిచే కోరబడుచున్నవి. ప్రకటన రేట్లు ఈ దిగువ ఇవ్వబడినవి :

మొదటి పేజీ	రు. 1,000/-
చివరి పేజీ	రు. 750/-
లోపలి మొదటి పేజీ	రు. 500/-
లోపలి వెనుక పేజీ	రు. 500/-
పూరి పేజీ	రు. 200/-
అరపేజీ	రు. 100/-
¼ పేజీ	రు. 50/-

అన్ని రకాల సంస్థలు వారి ప్రకటనలు దిగువ సంతకందారునికి తేదీ 29-1-1974 లోపలి పంపాలి. ప్రకటనల బిల్లు నగదుగా లేదా ప్రెజరీ, పంచాయతీరాజ్ స్పోర్ట్స్ మీట్, జిల్లా పరిషత్, ఖమ్మంవారి పేర బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించాలి.

సెక్రటరీ,
జిల్లా పరిషత్, ఖమ్మం.

బొబ్బిలి మునిసిపాలిటీ
ప్రకటన

1965 సం॥ రపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టమునందలి సెక్షను 81 (2) నమపరించి యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా. ఉత్తరువు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి పర్యుయ్యలరు Roc.No. 29850/73-B3 తే. 23-11-73 ది ప్రకారము బొబ్బిలి మునిసిపల్ కౌన్సిలువారి తీర్మానము నెం. 324 తే. 29-12-73 ది లో బొబ్బిలి మునిసిపల్ పరిహద్దులతో గల అన్ని భవనములు, రాళీ స్థలములు, మరియు వ్యవసాయము కొరకు ప్రత్యేకముగాను వుపయోగించు భూములపై 1920 సం॥రపు ప్రాథమిక విద్యా చట్టములోని సెక్షను 35 నమపరించి ఈ దిగువనున్న హరించిన రేట్ల ప్రకారము విద్యాపన్ను తే. 1-4-1974 ది నుండి విధించుటకు నిర్ణయించడమైనది.

వ. నెం.	ఆస్తి వివరము	అర్థ సం॥రమునకు ప్రస్తుతమున్న విద్యా పన్ను రేటు	అర్థ సం॥రమునకు క్రొత్తగా విధించుచున్న విద్యా పన్ను రేటు
1.	భవనములు మరియు భవనములతో నమపరించియున్న స్థలములకు	ఆస్తి పన్నుపై 2 శాతము	సాంవత్సరిక అద్దె విలువపై 2½ శాతం
2.	వ్యవసాయము కొరకు ప్రత్యేకముగా నుపయోగించు భూములకు	ఆస్తి పన్నుపై 2 శాతము	భూమి శిస్తుపై 1 శాతము
3	వ్యవసాయము కొరకు ప్రత్యేకముగా ఉపయోగించబడిని భూములకు (రాళీ స్థలములకు)	ఆస్తి పన్నుపై 2 శాతము	మూల ధనము విలువపై ¼ శాతము

పై సవరించిన రేట్లు ప్రకారము విద్యాపన్ను తే 1-4-1974 ది నుండి విధించుటకు, ఏ విధమైన లక్షేపణలు గాని, అభ్యంతరములు గాని లేక సలహాలుగాని యున్నయెడల ఈ ప్రకటన తేదీనుండి 30 దినములు లోపల వ్రాతపూర్వకముగా బొబ్బిలి మునిసిపల్ కమిషనరు వారికి దాఖలు చేసుకొనవచ్చును. సకాలములో చేరిన ఆక్షేపణలు గాని, అభ్యంతరములు గాని లేక సలహాలు గాని పరిశీలించబడవు.

(సం) జి. వెంకట్రావు,
కమిషనరు
బొబ్బిలి మునిసిపాలిటీ

బొబ్బిలి
11-1-1974

క్రీడాభిరామం

ఆంధ్ర జట్టుపై కర్ణాటక గెలుపు

గుంటూరు కబడ్డీ టోర్నమెంటులో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 23— ఇక్కడి బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో కడచిన అయిదు రోజులుగా జరుగుచున్న అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ టోర్నమెంటులో పూనా, నాగపూర్, బెంగుళూరు, కర్ణాటక జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

చక్కగా ఆడి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న ఆంధ్ర యూనివర్శిటీ జట్టు కర్ణాటక జట్టు చేతిలో పరాజయం పొందింది.

బెంగుళూరు, శివాజీ టీముల మధ్య పరిసమంగా పోటీ జరిగినా, అదనపు వ్యవధిలో బెంగుళూరు గెలుపొందింది.

మహాత్మాపూలే యూనివర్శిటీ జట్టును పూనా ఓడించింది.

ఉత్తర మండలం, దక్షిణమండలంమధ్య అలిండియా ఫైనల్స్ 28 వ తేదీన జరుగుతాయి.

ఏలూరులో గ్రామీణ క్రీడల పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, జనవరి 23— నిన్న ఉదయం ఇక్కడి జరిగిన రాష్ట్ర గ్రామీణ క్రీడా పోటీల పరిశాలు. వాలీబాల్: (బాలురు) కరీంనగర్ జోన్ కడపను ఓడింగా, విశాఖపట్నం జట్టు మెదక్ జోన్‌ను ఓడించింది. కబడ్డీ: (బాలురు) విశాఖ జోన్ కరీంనగర్‌ను ఓడించింది. కృష్ణా టీము కడపను ఓడించగా, విశాఖపట్నం జట్టు మెదక్‌ను ఓడించింది. (బాలికలు) విశాఖపట్నం జట్టు కరీంనగర్‌ను ఓడించింది.

కోకో: విశాఖ జోన్ కృష్ణా జోన్‌ను ఓడించగా, కరీంనగర్ జోను కడప జోన్‌ను ఓడించింది.

ఫుట్‌బాల్: విశాఖపట్నం జోన్ మెదక్‌ను ఓడించగా, కరీంనగర్ జట్టు కడపపై గెలుపొందింది. మెదక్ జట్టును కృష్ణా జోన్ ఓడించింది.

నూతక్కిలో చెడుగుడు పోటీలు

నూతక్కి, జనవరి 23— గుంటూరు జిల్లా నూతక్కిలో ఇటీవల జరిగిన చెడుగుడు పోటీలలో పాడేపేట శ్రీ వెంకటేశ్వరా టీమువారు విన్నర్సుగా, నూతక్కి జూనియర్ బ్రదర్స్‌వారు రన్నర్సుగా వచ్చారు.

ప్రత్యేక బహుమతి కొప్పురావూరు దానమ్మ మెమోరియల్‌కు ఉత్తమ ఆటగాని బహుమతిని కొప్పురావూరుకు చెందిన శ్రీవి. రామచంద్రరావుకు ఇచ్చారు.

పోటీలను స్థానిక యువజన సంఘం వారు నిర్వహించారు.

ప్రగడవరంలో ఆటల పోటీలు

చింతలపూడి, జనవరి 23 — పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకాప్రగడవరంలో శరత్ కల్చరల్ అసోసియేషన్ వారి నాయకత్వంలో నాలుగు తాలూకాల వారిచేత ఇటీవల ఆటల పోటీలు జరిగాయి.

చెడుగుడులో నాగిరెడ్డిగూడెం టీమ్, వాలీబాల్‌లో నాగిరెడ్డిగూడెం (ఎ) టీమ్, బ్యాడ్మింటన్‌లో పడవల్లి టీమ్ గెలుపొందాయి

పరికు నాగిరెడ్డిగూడెం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అధ్యక్షత వహించారు. చింతలపూడి బి. డి. ఓ. శ్రీ గుడువాడారి ప్రధాన అతిథిగా వాల్గొన్నారు. చింతలపూడి జూనియరు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ రాజా తదితరులు ఉపన్యసించారు. శరత్ కల్చరల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నివేదికను సమర్పించారు. విజేతలకు బహుమతులు శ్రీ వై. రామకృష్ణారావు బహుమతులను పంచిపెట్టారు.

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో నాటకోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 23— విజయవాడ దక్షిణ మధ్యరైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యాన నిర్వహించబడే తృతీయ వార్షిక నాటకోత్సవాలు ఈ నెల 24 వ తేదీ నుంచి 27 వరకు ఇక్కడ రైల్వేఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతాయి.

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో సుమారు 1800 మంది సభ్యులు కలరు. ఈ నాటకోత్సవాల నిర్వహణను 1971 సంవత్సరం నుంచి ప్రారంభించారు. 73 సంవత్సరంలో ప్రత్యేకాంధ్రోద్యమంవల్ల నిర్వహించలేకపోయారు.

నేటి నాటక ఉత్సవాల్లో పాల్గొనడానికి 25 నాటక సమాజాలు దరఖాస్తులు పెట్టగా వాటిలో ఎనిమిది సమాజాలను ఎన్నుకొనడం జరిగిందని ఉపాధ్యక్షులు శ్రీ ఎం. దేవిడ్, కార్యదర్శి శ్రీ అడారి సత్యనారాయణ తెలియజేశారు.

నాటకోత్సవాలలో పాల్గొన్న ప్రతి సమాజానికి రెండు వందలరూపాయలు ఇస్తామని, అదికాకుండా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు లభించిన నాటకాలకు 558, 316, 216 రూపాయలు నగదు బహుమతి లభించగలదని, ఉత్తమ రచనకు 116 రూపాయలు కూడా బహూకరించగలమని వారు పేర్కొన్నారు.

ఈ నెల 24 వ తేదీ ఆదివారంనాడు జరిగే నాటకోత్సవ సభకు డివిజనల్ మానేజరు శ్రీ టి. వి. శ్రీనివాసన్ అధ్యక్షత వహిస్తారు. సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ టి. వి. రాజు సభను ప్రారంభిస్తారు.

27 వ తేదీ రాత్రి 10 గంటలకు శ్రీపతి సంగీత శ్రీనివాసన్ బహుమతి ప్రదానం చేస్తారు.

విజయవాడజోన్ హైస్కూల్ బాలుర ఆటలపోటీల ఫలితాలు

విజయవాడ, జనవరి 23— కృష్ణాజిల్లా ఉన్నత పాఠశాలల విజయవాడ జోన్ దాదర ఆటల పోటీలు మూడు రోజుల పాటు స్థానిక సి. వి. ఆర్., జి. ఎం. హైస్కూళ్లలో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పి.హెచ్. అవధాని అధ్యక్షత వహించారు. శ్రీ జె మురళి ఆటలను ప్రారంభించారు. శ్రీ వి. నాగేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

వాలీబాల్‌లో విన్నర్సుగా సి. వి. ఆర్. జి.ఎం. హెచ్ స్కూల్, రన్నర్సుగా మొగల్రాజపురం మునిసిపల్ హైస్కూల్, సీనియర్స్ కోకోలో విన్నర్స్‌గా గుంటుపల్లి పరిషత్ హైస్కూలు, రన్నర్‌గా మైలవరం పరిషత్తు హైస్కూలు గెలుపొందారు. బ్యాడ్మింటన్ విన్నర్స్‌గా కృష్ణలంక ఎం. సి. ఎస్. ఆర్. ఎం. హైస్కూల్, రన్నర్స్‌గా పటమట పరిషత్తు హైస్కూల్, కబడ్డీ విన్నర్స్‌గా గంటలగూడెం పరిషత్తు హైస్కూల్, రన్నర్స్‌గా గొల్లపల్లి ఎస్ పి. ఎస్. ఆర్. సి. హైస్కూల్, పాస్ట్‌బాల్‌లో విన్నర్స్‌గా రైల్వే మిక్స్‌డ్ హైస్కూల్ విజయవాడ గెలుపొందారు.

జూనియర్ బాడ్మింటన్‌లో విన్నర్స్‌గా పటమట పరిషత్తు హైస్కూలు, రన్నర్సుగా సి. వి. ఆర్. జి. ఎం. హైస్కూల్, కబడ్డీ విన్నర్సుగా తాడేపల్లి పరిషత్తు హైస్కూల్, రన్నర్స్‌గా పటమట పరిషత్తు హైస్కూల్, కోకో విన్నర్స్‌గా ఎస్. పి. ఎస్. ఆర్. సి. హైస్కూల్ గుంటుపల్లి, రన్నర్‌గా తాడేపల్లి పరిషత్తు హైస్కూల్, పాస్ట్‌బాల్ విన్నర్స్‌గా తాడేపల్లి పరిషత్తు హైస్కూల్, రన్నర్స్‌గా రైల్వే మిక్స్‌డ్ స్కూల్ గెలుపొందారు.

విజేతలకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.

గాయపడిన ఈజిప్టు సైనికుల తరలింపు

కయిరో, జనవరి 23— గత అక్టోబర్ 25 వ తేదీనుంచి సుయజ్‌లోవున్న సూయెజ్ నగరంనుంచి గాయపడిన దాదాపు 800 మంది ఈజిప్షియన్‌లను అక్కడినుంచి తరలించినట్టు అధికార వర్గాలవారు వెల్లడించారు.

గాయపడినవారిని తీసుకొనివెళ్ళడానికి మొట్టమొదటిసారిగా ఈజిప్షియన్ అంబులెన్స్ రైళ్లు నగరంలో ప్రవేశించడానికి అనుమతించారు.

విధివంచితుని ఆత్మహుతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23— దుర్భర దారిద్ర్యం వల్లను, భయంకరమైన చర్మవ్యాధి కారణంగా వంత్రమించిన వికృత కారణంవల్లను కట్టుకున్నభార్యకు, అయిన వారికి దూరమై ఎక్కడ బాధలకు లోనై జీవితంమీద పూర్తిగా విరక్తి చెందిన అల్బర్టు అనే ఒక నిరుద్యోగి ఇక్కడ బోయిగూడలోని ఒక క్రైస్తవ మత బోధకుని వద్దకువెళ్ళి తనకు తక్కటి సమాధి ఇవ్వవలసిందని కోరాడు. తర్వాత అతను తన జీవితాన్ని అంతం చేసుకొనడానికి విషం త్రాగిన వంపటన జరిగింది.

మత బోధకుడు తన అవరణలో ఒక వ్యక్తికడువుల్లో బాధగావున్నట్టుపిల్చాడు చేస్తూ క్రిందపడి దొర్లుతుండడాన్ని గమనించి దిగ్భ్రాంతి చెందారు.

మత బోధకుడు వెంటనే ఆ వ్యక్తికి చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి దానిలో చేర్చారు. ఆసుపత్రి వైద్యులు ఆ వ్యక్తి కడుపును శుభ్రపరచిన తరువాత అతనికి స్పృహ వచ్చింది.

మూడవ రోజున అతని పరిస్థితి అకస్మాత్తుగా విషమించిన కారణాన మృతి చెందాడు. మృతుని శవాన్ని పరీక్ష నిమిత్తం పోస్టుమార్టమ్‌కు పంపారు. అనంతరం మృతుని అవశేషాలను అతని కోర్కె ప్రకారం కాదలిక్ సిమెట్రీలో ఖననం చేయడం జరిగింది.

అల్బర్టుకు వంత్రమించిన భయంకరమైన చర్మవ్యాధి కారణంగా అతనిని ఎవరూ ఆదరించలేదని చెప్పబడుతున్నది.

దేశవ్యాప్తంగా తిరిగి లోకో సిబ్బంది సమ్మె

సంఘం నాయకుని హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 23— రైల్వే మంత్రి శ్రీ మిశ్రాతో గతనెల 28 వ జరిగిన ఒప్పందాన్ని అమలుచేయని పక్షంలో తిరిగి మరొకసారి దేశవ్యాప్తంగా సమ్మె చేయగలమని అఖిలభారత లోకోరన్నింగ్ సిబ్బంది సంఘం నిన్న వ్రదుత్వాన్ని హెచ్చరించింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ వి. రత్నప్రభావతి నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, మార్చి ఆరున నిర్ణయించిన ఖుష్రో కమిటీ సమావేశాన్ని ఇంకా ముందుగానే జరిపి, ఒప్పందాన్ని అమలుజరపవలసిందిగా రైల్వే మంత్రికి విజ్ఞప్తిచేశారు.

ఇరాక్‌కు ఇండియా ఎగుమతుల అభివృద్ధి

పెట్రోల్ దిగుమతులలో పెంపుదలకు వీలుగా

న్యూఢిల్లీ, జనవరి23— ఇండియానుంచి ఇరాక్‌కు జరుగుతున్న ఎగుమతులు రాశులను, ప్రత్యేకించి ఇనుపరేణువులు పెరగవలసిన్నదని ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధార్ సూచించారు

ఇరాక్‌నుంచి ఇండియాకు పెట్రోల్ అధిక మొత్తంలో దిగుమతికాగల అవకాశాలు వున్నాయని. దానికింద ఆదేశానికి చెల్లింపవలసిన సొమ్ములో చాలా భాగాన్ని మనము ఎగుమతుల ద్వారా సంపాదించవలసివున్నదని ఆయన తెలియజేశారు.

బాగ్దాదులో ఇరాక్ నాయకులతో ప్రభుత్వ ధర, సొమ్ము చెల్లింపు పద్ధతి మొదలైన అంశాలు గురించి సమగ్రమైన సంప్రతింపులు జరిపిన తర్వాత శ్రీ ధార్ నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఈ అంశాలపై ఉభయదేశాల మధ్య ఒక వారం రోజులలోనే ఒప్పందాలు కుదురుతున్నాయని ఆయన చెప్పారు.

శ్రీ ధార్ కువైట్ కూడా సందర్శించారు. ఆయన ఇక్కడికి తిరిగి రాగానే పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ డి. కె. బరువాతో సమాలోచనలు జరిపారు.

బాగ్దాద్‌లో, కువైట్‌లో తాను జరిపిన చర్చలపై ప్రధానికి ఒక వివేదికను సమర్పించగలనని శ్రీ ధార్ అన్నారు.

త్వరలో బ్రెజ్నెవ్ క్యూబా సందర్శన

మాస్కో, జనవరి 23— సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ అధినేత శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్ ఈనెల ఆఖరులో క్యూబాను అధికారపు హోదాలో సందర్శించవచ్చునన్నట్టు నిన్నరాత్రి మాస్కో టెలివిజన్ సంస్థ ప్రకటించింది.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor :
Narla Venkateswara Rao

అనకాపల్లి మునిసిపాలిటీ
ప్రకటన

1974-75 సంవత్సరమునకు ఆరోగ్యశాఖకు కావలసిన వస్తువులు సరఫరా చేయుటకు తే 11-2-74 ది పాయంకాలము 4-00 గంటలకు శ్రీ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు లేకవారి అనుమతి పొందిన వారిచే టెండర్లు తీసికొనబడి అనమునే గం. 4-30 లకు తెరువబడును. లిఖిత పూర్వకమైన అభ్యర్థనతోపాటు రెండు రూపాయలు పురపాలక ట్రెజరీలో చెల్లించినవారు టెండరు షెడ్యూలు పొందవచ్చును.

వరుస నెంబరు	వస్తువుల వివరములు	చెల్లింపవలసిన ధరావత్తు
1.	యూనిటు సత్యగ్రాసము (i) వరిగడ్డి	400-00
	(ii) ఉలవలు	300-00
	(iii) వరి తవుడు	400-00
	(iv) ఉప్పు	10-00
	(v) మినరల్ మిక్చరు	10-00
	(vi) వేరుశనగపిండి వగైరాలు	100-00
2 వ	యూనిటు కన్సర్ వేటివ్ వస్తువులు. చీపుర్లు, పారలు-గునపములు-పలుపులను కట్టుత్రాళ్ళు, కొబ్బరినూనె వగైరాలు	480-00
3 వ	యూనిటు మోటారు ఆయిల్సు, గ్రీజు వగైరాలు I. O. C. వారివి ప్రాధాన్యత యివ్వబడును.	250-00
4 వ	యూనిటు వేక్సినేషను సామానులు బ్లీచింగ్ పౌడరు-వగైరాలు	50-00

(సం) ఎస్. జె. సుందరరావు,
కమిషనర్.

విద్యావంతులు అంటున్నారు.....
"ఇది ఒక సమస్యాత్మక చిత్రం!"
నవదంపతులు అంటున్నారు.....
"ఇది ఒక సందేశాత్మక చిత్రం!"
విమర్శకులు అంటున్నారు.....
"ఇది ఒక ప్రయోగాత్మక చిత్రం!"
ప్రజాప్రతినిధులు అంటున్నారు.....
"ఇది ఒక ప్రయోజనాత్మక చిత్రం!"
ప్రజలందరూ అంటున్నారు.....
"ఇది సహజత్వం నిండిన చిత్రం!"
మేము అంటున్నాము.....
"ఇందరు మెచ్చిన చిత్రం
అందరికీ నచ్చిన చిత్రం
మా చిత్రం కావడం
మాకు ఎంతో ఆనందదాయకం
ఇదే మళ్ళీ మాకు అమూల్యమైన బహుమానం!"

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
సంసారం-సాగరం
నిర్మాత: కె. రాఘవ
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
దాసరి నారాయణరావు
సంగీతం: రమేష్‌నాయుడు
ఆంధ్ర: తారకరామ, విజయ: నవభారత్, నైజాం: శ్రీతారకరామ

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు హక్కుదారులు : శ్రీ లక్ష్మీనరసింహా పిక్చర్స్, కొత్తవలస (తారకరామాద్వారా)
తూర్పు గోదావరి జిల్లాకు : శ్రీ లక్ష్మీగణపతి పిక్చర్స్, కాకినాడ (తారకరామాద్వారా)